RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

VASTHAVA TELANGANA DAILY

నిజం మా నైజం

PUBLISHED FROM: TELANGANA & ANDHRAPRADESH

www.vasthavatelangana.com

ఎడిటర్ : చింతల రామకృష్ణ సంపుటి : 13 సంచిక : 107 శనివారం, ఆగష్టు 09, 2025, పేజీలు - 8 వెల : 3/-




# కేంద్ర కేబినెట్ కీలక నిర్ణయాలు

**ఢిల్లీ:** ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన కేంద్ర కేబినెట్ కీలక నిర్ణయాలు తీసుకుంది. పీఎం ఉజ్వల యోజన కొనసాగించాలని నిర్ణయించినట్లు తెలిపింది. దాని కోసం రూ.12,060 కోట్లు కేటాయిస్తున్నట్లు చెప్పింది. అసోం, త్రిపుర రాష్ట్రాలకు ప్రత్యేక ప్యాకేజీకి నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొంది. రూ.7,250 కోట్ల చొప్పున ప్రత్యేక ప్యాకేజీని కేంద్రం ప్రకటించింది. సాంకేతిక విద్య కోసం రూ.4,200 కోట్లు ప్రకటించినట్లు కేంద్రం వెల్లడించింది.ఇంజినీరింగ్, పాలిటెక్నిక్ కాలేజీల అప్‌గ్రేడ్‌కు నిర్ణయం తీసుకున్నట్లు కేంద్రం ప్రకటిచింది.



దేశీయలో నష్టాలకు ప్రభుత్వ రంగ చమురు మార్కెటింగ్ కంపెనీలకు పరిహారం చెల్లించేందుకు రూ.30,000 కోట్లు కేటాయించినట్లు వివరించింది. వలసదారులను తొలగించకూడదా లాలూ మరక్కనం - పుదుచ్చేరి 4-లైన్ హైవే కోసం రూ. 2,157 కోట్లు కేటాయింపు జరిగినట్లు మోదీ సర్కార్ చెప్పుకొచ్చింది. అనంతరం అమెరికా విధించిన 50 శాతం సుంకాలపై కేబినెట్‌లో చర్చ జరిగింది.

## చొరబాటుదారులే వారి ఓటు బ్యాంకు : అమిత్ షా ఆగ్రహం

**సీతామర్హి (బీహార్), ఆగస్టు 8 :** బీహార్‌లో ఓటర్ల జాబితా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్‌ను వ్యతిరేకించడాన్ని కేంద్ర హోం మంత్రి అమిత్ షా తీవ్రంగా తప్పుబట్టారు. కొన్ని పార్టీలు దేశప్రయోజనాల్ని పక్కన పెట్టి, ఓటు బ్యాంకు పాలిటిక్స్ కు ప్రాధాన్యత ఇవ్వడం వల్లే ఇదంతా జరుగుతోందని ఆయన విమర్శించారు. (శుక్రవారం) అమిత్ షా బీహార్ లో పర్యటించారు. సీతామర్హి లో నిర్వహించిన ఎన్నికల ప్రచార సభలో ప్రసంగించారు. ఈ సందర్భంగా బీహార్‌లో ప్రతిపక్ష పార్టీలైన ఆర్జేడీ, కాంగ్రెస్ లపై అమిత్ షా విరుచుకుపడ్డారు. చొరబాటుదారులు వారి ఓటు బ్యాంకు అని.. అందుకే ప్రతిపక్ష పార్టీలు ని వ్యతిరేకిస్తున్నాయని అమిత్ షా ఆరోపించారు. ఈ ఎస్ఐఆర్ అనే ప్రక్రియ దేశంలో మొదటి సారి జరగడం లేదని, ఈ విధానాన్ని మాజీ ప్రధాన మంత్రి జవహర్‌లాల్ నెహ్రూ ప్రారంభించారని కేంద్ర మంత్రి చెప్పారు. 'బీహార్‌లో త్వరలో ఎన్నికలు



జరగబోతున్నాయి. నేను ఇక్కడికి వచ్చేముందు నన్ను విలేకర్లు గురించి ప్రశ్నల మీద ప్రశ్నలు సంధించారు. అయితే, దీని గురించి నేను ప్రజలను అడగాలనుకుంటున్నాను. మనం ఓటర్ల జాబితా నుండి వలసదారులను తొలగించకూడదా లాలూ ప్రసాద్ యాదవ్ ఎవరిని రక్షించాలనుకుం టున్నారు? బయటి నుండి వచ్చి బీహార్ ప్రజల ఉద్యోగాలు లాక్కునే బంగ్లాదేశీయులను మీరు రక్షించాలనుకుంటున్నారా అంటూ అమిత్ షా ఆర్జేడీ టార్గెట్ గా ప్రశ్నలు సంధించారు.అటు, కాంగ్రెస్ పైనా అమిత్ షా తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. 'రాహుల్ గాంధీ ఈ ఓటు బ్యాంకు రాజకీయాలను ఆపాలి. దేశంలో మొదటిసారి జరగడం లేదు.. దీనిని జవహర్‌లాల్ నెహ్రూ ప్రారంభించారు. ఇది 2003లో కూడా జరిగింది. వీళ్లంతా బీహార్ ఎన్నికల్లో ఓడిపోవడానికి కారణాలను వెతుక్కుం టున్నారు' అని అమిత్ షా అన్నారు. 'బీహార్ వలసదారులను అసెంబ్లీ ఎన్నికలకు ముందు, చొరబాటుదారుల పేర్లను ఓటర్ల జాబితా నుండి తొలగించాలా వద్దా భారతదేశంలో పుట్టని వారికి భారత రాజ్యాంగం ఓటు హక్కు ఇవ్వదు. రాహుల్ గాంధీ రాజ్యాంగాన్ని మోసుకుంటూ తిరుగుతున్నాడు.. అయితే, ఆయన దానిని తెరిచి చదవాలి.' అని అమిత్ షా చురకలంటించారు.

### ఎస్‌బీఐలో 6589 క్లర్క్ పోస్టులు 26 వరకు ఆన్‌లైన్ దరఖాస్తులు

**ఢిల్లీ :** దేశంలో అతిపెద్ద ప్రభుత్వరంగ బ్యాంకు ఎస్‌బీఐ భారీగా క్లర్క్ ఉద్యోగాలను భర్తీ చేస్తున్నది. దేశ వ్యాప్తంగా వివిధ సర్కిళ్లలో 6 వేలకు పైగా జూనియర్ అసోసియేట్స్ (కస్టమర్ సపోర్టు అండ్ సేల్స్) పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసింది. నోటిఫికేషన్ అర్హు లైన వారి నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులను ఆహ్వానిస్తున్నది. ఈ 26వ తేదీ వరకు అప్లయ్ చేసుకోవచ్చు. నోటిఫికేషన్ ద్వారా 6589 పోస్టులను భర్తీ చేస్తున్నది. ఇందులో 5,180 రెగ్యులర్, 1409 బ్యాక్‌లాగ్ ఖాళీలు ఉన్నాయి. హైదరాబాద్ రీజియన్ (తెలంగా ణలో) 250 రెగ్యులర్ పోస్టులు (జనరల్ 101, ఎస్సీ 40, ఎస్టీ 17, ఓబీసీ 67, ఈడబ్ల్యూఎస్ 25), బ్యాక్‌లాగ్ 70 (పీడబ్ల్యూబీడీ 12, ఎక్స్ఎస్ 58), ఏపీలో 310 పోస్టులు (జనరల్ 126, ఎస్సీ 49, ఉన్నాయి.

### ఏపీ హైకోర్టులో నలుగురు అదనపు జడ్జిలకు పదోన్నతి



**అమరావతి** ఏపీ హైకోర్టులో నలుగురు అదనపు జడ్జి లకు పదోన్నతి లభించింది. జస్టిస్ హరనాథ్ నూనెపల్లి, జస్టిస్ కిరణ్మయి, జస్టిస్ సుమతి, జస్టిస్ న్యాపతి విజయ్‌లు పూర్తి స్థాయి న్యాయమూర్తులుగా పదోన్నతి పొందారు. ఈ మేరకు శుక్రవారం నాడు కేంద్ర న్యాయ శాఖ ఉత్తర్వులు వెలువరించింది.ఏపీ సహా ఆరు రాష్ట్రాల్లోని 16 మంది హైకోర్టు న్యాయమూర్తులకు పదోన్నతి కల్పించాలని ఇటీవల సుప్రీంకోర్టు కొలిజియం సిఫారసు చేసింది. దీనికి తాజాగా రాష్ట్రపతి ఆమోదం తెలిపడంతో కేంద్ర న్యాయ శాఖ ఈ ఉత్తర్వులు జారీ చేసింది.

## ఈసీపై ఆరోపణలు అనూహ్యంగా

### రాహుల్ గాంధీకి శశిథరూర్ మద్దతు

**న్యూ ఢిల్లీ :** ఆపరేషన్ సిందూర్ సహా అనేక అంశాల్లో పార్టీ నిర్ణయాలకు విరుద్ధంగా వ్యవహరించి.. అగ్రనాయకత్వంతో విబేధించిన కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ అనూహ్యంగా.. ఎన్నికల కమిషన్‌పై రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలకు మద్దతుగా నిలిచారు. లోక్‌సభతో పాటు పలు రాష్ట్రాల ఎన్నికల్లో బీజేపీ గెలుపునకు కేంద్ర ఎన్నికల కమిషన్ సహకరించి, అక్రమాలకు పాల్పడిం దని, మీడియా ముఖ్యంగా రాహుల్ గాంధీ ప్రజంటేషన్ ఇచ్చి ఆరోపణలు విషయం తెలిసి ందే. దీనిపై కేంద్ర మాజీ మంత్రి థరూర్ స్పంది స్తూ.. ఇది తీవ్రంగా చర్చించాల్సిన విషయం అని అన్నారు. అన్ని పార్టీలు, ఓటర్ల ప్రయో జనాలకు సంబంధించిన అంశమని అన్నారు. దీనిపై ఎన్నికల కమిషన్ జాతికి సమాధానం చెప్పాలని ఆయన కోరారు."ఇవి అన్ని పార్టీలు, ఓటర్ల అందరి ప్రయోజనాల దృష్ట్యా తీవ్రంగా పరిష్కరించాల్సిన తీవ్రమైన ప్రశ్నలు.. మన ప్రజాస్వామ్యం చాలా విలువైంది.. అసమర్థత, అజాగ్రత్త లేదా అంతకంటే దారుణమైన, ఉద్దేశపూర్వక తారుమారు ద్వారా దాని విశ్వసనీ యతను నాశనం చేయడానికి ఇది అవకాశం కల్పిస్తుంది" అని కేంద్ర మాజీ మంత్రి, శశిథరూర్ పోస్ట్ చేశారు. అంతేకాదు, దీనిపై ఎన్నికల కమిషన్ అత్యవసరంగా చర్యలు తీసుకోవాలని పిలుపునిచ్చారు. దాని అధికార ప్రతినిధి దేశానికి సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. పహల్గామ్ ఉగ్ర దాడి, ఆపరేషన్ సిందూర్ తదనంతర పరిణామాలను ప్రపంచ దేశాలకు వివరించేందుకు కేంద్ర ప్రభుత్వం పంపిన ప్రతినిధులు బృందాల్లో ఒక దానికి శశిథరూర్ నాయకత్వం వహించారు. ఈ విషయ ంలో అధిష్ఠానాన్ని ధిక్కరి ంచడం కాంగ్రెస్‌తో సంబంధాలపై అనిశ్చితి నెలకుంది. ఈ తరుణంలో రాహుల్ గాంధీకి ఆయన మద్దతు లభించడం గమనార్హం. పార్లమెంటులోసందర్భంగా ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టడానికి కాంగ్రెస్ ప్రయత్నించిన ప్పటికీ, థరూర్ దూరంగా ఉన్నారు. ఆపరేషన్ విజయవంత మైందనే తన వైఖరిని తాను వ్యతిరేకించబోనని స్పష్టం చేశా రు. దీంతో శశిథరూర్ కాంగ్రెస్ పార్టీని వీడతారంటూ ఊహాగానాలు కూడా వెలువడ్డాయి.



## నమ్మకం లేదు కేసు సీబీఐకి అప్పగించాలి

**న్యూ ఢిల్లీ :** రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఫోన్ ట్యాపింగ్ కేసులో ఇప్పటికే పలువురు నేతలను విచారించిన సిట్ వారి నుంచి వాంగ్మూలాలను సేకరించిన విషయం తెలిసిందే.. అయితే ఈ కేసులో తాజాగా కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ సిట్ విచారణకు హాజరయ్యారు. బండి సంజయ్. కార్యకర్తలు, నేతలు వెంటరాగా భారీ ర్యాలీగా దిల్‌కుశ గెస్ట్ హౌస్‌కు వెళ్లారు. ఈ కేసులో బండి సంజయ్ ఇచ్చిన స్టేట్‌మెంట్‌ను సిట్ అధికారులు రికార్డ్ చేశారు. అంతకుముందు హనుమాన్ ఆలయంలో బండి సంజయ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై నమ్మకం లేదు.సిట్ విచారణకు హాజరయ్యే ముందు బండి సంజయ్ కీలక వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య దోస్తీ ఉందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం పై తమకు నమ్మకం లేదన్నారు. అందుకే ఈ అంశంలో సీబీఐ విచారణకు డిమాండ్ చేస్తున్నామన్నారు. బీఆర్ఎస్ హయాంలో అత్యధికంగా తన ఫోన్‌కాల్స్ ట్యాప్ చేశారని బండి సంజయ్ ఆరోపించారు.కీలక ఆధారాలు అందజేతఫోన్ ట్యాపింగ్ కేసుకు సంబంధించిన కీలక



ఆధారాలను కేంద్ర మంత్రి సెట్ అధికారులకు సమర్పించినట్లు సమాచారం. కేంద్ర మంత్రి బండి సంజయ్ తోపాటు, బీజేపీ కరీంనగర్ పార్లమెంట్ కన్వీనర్ బోయినిపల్లి ప్రవీణ్ కుమార్, మంత్రి పీఆర్ఓ పసునూరు మధు, మాజీ పీఏ పోగుల తిరుపతి కూడా సిట్ ముందు హాజరయ్యారు. ఇదిలావుంటే ఫోన్ ట్యాపింగ్ కేసును భారతీయ జనతా పార్టీ జాతీయ ప్రాముఖ్యత కలిగిన అంశంగా పరిగణిస్తోంది. సిట్ విచారణ తీరు కొండను తవ్వి ఎలుకను పట్టినట్టుగా కూడా లేదన్నారు బీజేపీ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్.

## కాళేశ్వరం కమిషన్ నివేదిక

### సచివాలయానికి వెళ్లిన

**హైదరాబాద్ :**కాళేశ్వరం ప్రాజెక్టుపై జస్టిస్ పీసీ ఘోష్ కమి షన్ విచారణను పూర్తి చేసిన సంగతి తెలిసిందే. ఇక తమ విచారణకు సంబంధించిన నివేది కను.. కమిషన్ సభ్యులు ఇప్పటికే తెలంగాణ ప్రభుత్వానికి సమర్పించారు. దీనిపై ఇటీవల కేబినెట్ సమావేశం నిర్వహించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. మంత్రులతో సుదీర్ఘంగా చర్చిం చారు. కమిషన్ నివేదిక ఇచ్చిన నేపథ్యంలో.. కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో ఎలాంటి చర్యలు తీసుకోవాలి అనేదానిపై కూలంకషంగా చర్చలు జరిపారు. ఈ క్రమంలోనే జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదికను తమకు కూడా ఇవ్వాలని బీఆర్ఎస్.. ప్రభుత్వాన్ని కోరింది. ఈ మేరకు హరీష్ రావు, కేసీఆర్ వేర్వేరుగా.. కాళేశ్వరం ప్రాజెక్టుపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ తయారు చేసిన రిపోర్టును అందిం చాలని లేఖలు ఇచ్చారు.ఈ క్రమంలోనే శుక్రవారం రోజున మాజీ మంత్రి హరీష్ రావు.. స్వయంగా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పలువురు పార్టీ నేతలతో కలిసి.. రాష్ట్ర సచివాలయానికి వెళ్లారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన పూర్తి రిపోర్ట్‌ను ఇవ్వాలని సీఎస్ రామకృష్ణారావును కోరారు. సచివాలయంలో సీఎస్ రామకృష్ణా రావును కలిసిన హరీష్ రావు.. జస్టిస్ ఘోష్ ఇచ్చిన 665 పేజీల రిపోర్టు పత్రాలను ఇవ్వాలని వినతి పత్రాలు అందించారు. ఈ సందర్భంగా లేఖలు



ఇచ్చినట్లు రశీదులు కూడా తీసుకున్నారు. కాళేశ్వరం కమిషన్ రిపోర్టు కావాలని హరీష్ రావు చేసిన విజ్ఞప్తిని పరిశీలించి.. దానికి త్వరలోనే సమాధానం చెబుతామని సీఎస్ రామకృష్ణారావు చెప్పినట్లు తెలుస్తోంది. హరీష్ రావు వెంట బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాలేరు వెంకటేష్, ముఠా గోపాల్, బండారు లక్ష్మారెడ్డిలతోపాటు ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్ సహా పార్టీ నాయకులు ఉన్నారు.మరోవైపు.. ఇటీవల కేబినెట్ భేటీలో చర్చించిన తర్వాత.. కాళేశ్వరం ప్రాజెక్టుపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదికపై అసెంబ్లీలో చర్చిస్తామని రేవంత్ రెడ్డి సర్కార్ స్పష్టం చేసిన సంగతి తెలిసిందే. ఊరు, పేరు మార్చి.. ముందస్తు అంచనాలను మించి కట్టిన కాళేశ్వరం ప్రాజెక్ట్ కూలిపోయిందని.. కమిషన్ నివేదికపై అసెంబ్లీలో చర్చించిన తర్వాత ఏం చేయాలి అనేది నిర్ణయం తీసుకుంటామని తెలంగాణ ప్రభుత్వం తేల్చి చెప్పింది.

## బీజేపీకి అనుకూలంగా ఎన్నికల సంఘం

## రాహుల్ గాంధీ సంచలన వ్యాఖ్యలు

**న్యూ ఢిల్లీ :** కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ శుక్రవారం మరో సారి ఎన్నికల సంఘాన్ని తీవ్రంగా విమర్శిం చారు. బెంగళూరులోని ఫ్రీడమ్ పార్క్‌లో జరిగిన బహిరంగ సభలో ఆయన మాట్లాడు తూ, ఎన్నికల సంఘం తన బాధ్యతల్ని విస్మరిస్తోందని, రాజ్యాంగాన్ని గౌరవించాల్సిన సంస్థ ఇప్పుడు బీజేపీకి అనుకూలంగా పనిచేస్తోందని తీవ్ర ఆరోపణలు చేశారు. ఓట్లను దొంగిలించేందుకు ఎన్నికల సంఘం సహకరిస్తోందని ఆయన విమర్శించారు. న్యాయం నిలవాలంటేప్రజాస్వామ్యాన్ని రక్షించా లంటే ప్రజలు చైతన్యంతో ఉండాలని, ఈ ఎన్ని కల్లో న్యాయం నిలవాలంటే అధికార యంత్రాం గం కక్ష సాధింపులు చేయకుండా వ్యవహరి ంచాలంటూ రాహుల్ గాంధీ హితవు పలికారు. అంతేకాదు, కర్ణాటకతో పాటు ఇతర రాష్ట్రాల్లో కూడా ఇలాంటి మోసాలు జరుగుతున్నాయని ఆయన హెచ్చరించారు. ఈ క్రమంలో మీరు రాజ్యాంగాన్ని తాకాలని అనుకుంటే, ఒకసారి ఆలోచించాలని సూచించారు.మేము తప్పకుండా పట్టుకుంటాం..ఈ విషయంలో మీరు ఎంత తెలివిగా దాక్కున్నా, మేము మిమ్మల్ని పట్టుకుంటామన్నారు. ఇందుకు కొంచెం సమయం పట్టొచ్చు, కానీ తప్పకుండా పట్టుకుంటామని రాహుల్ గాంధీ ఎన్నికల సంఘానికి వార్నింగ్ ఇచ్చారు. ఎన్నికలు దేశ గుండె చప్పుడని, అలాంటి క్రమంలో ఒక్క ఓటు



దొంగిలించబడినా అది జనాభా గొంతును నొక్కేయడమేనని వ్యాఖ్యానించారు. కర్ణాటకలో ఇలాంటి ఘటనలు జరిగితే, అది రాష్ట్ర ప్రజలకు మాత్రమే కాదు, దేశవ్యాప్తంగా డెమాక్రసీకి సవాల్‌గా మారుతుందన్నారు.ఎవరి వైపు ఉందని..ఎన్నికల సంఘం అనేది స్వతంత్రంగా పనిచేయాల్సిన సంస్థ. దీని పని ఎన్నికలు నిష్పక్షపాతంగా జరిగేలా చూడడం. కానీ, రాహుల్ గాంధీ లాంటి నేతలు ఇలాంటి ఆరోపణలు చేయడం ప్రస్తుతం హాట్ టాపిక్?గా మారింది. నిజంగానే ఎన్నికల సంఘం ఎవరి పక్షం వైపు ఉందని ప్రశ్నలు పలువురిలో వచ్చే అవకాశం ఉంది. ఇది ఒక్క కర్ణాటక సమస్య మాత్రమే కాదు. దేశవ్యాప్తంగా ఎన్నికల సమగ్రత గురించి చర్చకు దారితీస్తుంది. కానీ, రాహుల్ గాంధీ ఇక్కడితో ఆగలేదు. ఆయన రాజ్యాంగాన్ని కాపాడే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, దాన్ని కాపాడటానికి తాము ఎంతకైనా సిద్ధమని స్పష్టం చేశారు.

## కమీషన్ల కోసమే కాళేశ్వరం

### : మంత్రి పొంగులేటి

**హనుమకొండ:** గత బీఆర్ఎస్ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్ట్‌ను కమీషన్ల కోసమే కట్టిందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆరోపించారు. జిల్లా కేంద్రంలో డబుల్ బెడ్రూం ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్లను ఆపేందుకు బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు కుట్రచేస్తున్నాయని విమర్శించారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వం కట్టిన కాళేశ్వరం కూలిపోయిందని మంత్రి పొంగులేటి తెలిపారు. కాళేశ్వరం కమిషన్ ఇచ్చిన రిపోర్ట్ చూసి, బీఆర్ఎస్ నేతలను తెలంగాణ ప్రజలు అసహ్యించుకుంటున్నారని చెప్పారు. అయినా కూడా బీఆర్ఎస్ నేతలు నిస్సిగ్గుగా తమపై ఎదురుదాడి చేస్తున్నారని పేర్కొన్నారు. గత ప్రభుత్వం పేదవాళ్లకు సక్రమంగా ఇల్లు ఇస్తే ఇవాళ ఇల్లు అడిగేవారు కాదని స్పష్టం చేశారు ప్రతి పథకంలో కమీషన్ కోసమే నాటి ప్రభుత్వం పని చేసిందని మంత్రి పొంగులేటి ఆరోపించారు. కులం, మతం, పార్టీలతో సంబంధం లేకుండా జిల్లా కేంద్రంలో 592 మందికి డబుల్ బెడ్రూం ఇళ్లు పంపిణీ చేసినట్లు స్పష్టం చేశారు. తమ ప్రభుత్వం వచ్చిన 18 నెలలుగా సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా దూసుకుపోతున్నాయని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ ఉద్యమకారిణి రహిమున్నీసాబేగానికి తొలి పట్టా అందించినట్లు మంత్రి పొంగులేటి వెల్లడించారు.



### కేంద్ర మంత్రి బండి సంజయ్‌కు

## కేటీఆర్ లీగల్ నోటీసులు

**న్యూ ఢిల్లీ :** ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ చేసిన ఆరోపణలను తీవ్రంగా ఖండించారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. మీ ఆరోపణల్లో కొంతైనా నిజం ఉందో లేదో నిరూపించాలని సవాలు విసురుతూ.. బండి సంజయ్ కు అధికారికంగా లీగల్ నోటీసు పంపించారు. రాబోయే 48 గంటల్లో నా పై చేసిన ఆరోప ణలను ఉపసంహరించుకుని బహిరంగ క్షమాపణ చెప్పాలని ఎక్స్ వేదికగా డిమాండ్ చేశారు. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రిగా ఉన్నప్ప టికీ బండి సంజయ్‌కు తెలివితేటలు ఎలా పనిచేస్తాయో అర్థం కావడం లేదంటూ ఎక్స్ వేదికగా భగ్గుమన్నారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. కేంద్ర మంత్రికి కనీస సాధారణ జ్ఞానం కూడా లేదని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. అతడి నిర్లక్ష్యపు ప్రకటనలు హద్దులు దాటాయి. ఇంత చౌకబారు ఆరోపణలు చేయడం, థర్డ్ క్లాస్ ప్రకటనలు చేయడం అతడికి కొత్త కాదని విమర్శించారు. బండి సంజయ్.. నీకు అధికారికంగా లీగల్ నోటీసు పంపిస్తున్నా.. నువ్వు చేసిన ఆరోపణలు నిజమని నిరూపించకపోతే న్యాయపరమైన చర్యలు తప్పవు అని హెచ్చరించారు.



### భారీ వర్షం హైడ్రా హైఅలర్ట్

**హైదరాబాద్ :** గత కొన్ని రోజులుగా హైదరాబాద్ సిటీలో వర్షాలు బీభత్సం సృష్టిస్తున్నాయి. మరికాసేపట్లో నగరవ్యాప్తంగా కుంభవృష్టి కురిసే అవకాశముందని హైడ్రా హెచ్చరికలు జారీ చేసింది. (శుక్రవారం) సాయంత్రం నుంచి రాత్రి దాకా వర్షాలు కురిసే అవకాశం ఉందని హైడ్రా అధికారులు స్పష్టం చేశారు. వర్షం ప్రారంభం కాకమునుపే ప్రజలంతా ఇళ్లకు చేరుకోవడం మంచిదని సూచిస్తున్నారు. ఉరుములు, మెరుపులతో కూడిన జల్లులు కురిసే తెలంగాణ ప్రాంతాల్లో క్యుములోనింబస్ మేఘాల ప్రభావంతో వర్షాలు జోరుగా కురువనున్నాయి. గురువారం రోజున రాష్ట్రవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో ఇప్పటికే భారీ వర్షాలు నమోదైనట్లు వాతావరణ శాఖ అధికారులు వెల్లడించారు. ఇదే తరహాలోనే శుక్ర, శనివారాలు కూడా జోరుగా వర్షాలు పడే అవకాశం ఉందని తెలిపారు. ప్రధానంగా సంగారెడ్డి, కామారెడ్డి, మెదక్, రాజన్న సిరిసిల్ల, సిద్దిపేట, రంగారెడ్డి, జయశంకర్ భూపాలపల్లి, నిర్మల్ జిల్లాల్లో వర్షాలు కురిసే సూచనలు ఉన్నట్లు పేర్కొన్నారు.మరోవైపు, తెలిపారు. దీని ప్రభావంతో 13, 14, 15 తేదీల్లో రాష్ట్ర వ్యాప్తంగా మరింత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించారు.

# నైపుణ్యాభివృద్ధి, శిక్షణలే ఉపాధికి బాటలు






**- గీతం అప్రెంటిస్ షిప్ అవగాహన కార్యశాలలో స్పష్టీకరించిన ప్రభుత్వ అధికారులు**

**పటాన్‌చెరు,వాస్తవ తెలంగాణ న్యూస్:** నైపుణ్యాభివృద్ధితో పాటు ఆచరణాత్మక పారిశ్రామిక శిక్షణ ద్వారా మంచి ఉపాధి అవకాశాలను పొందవచ్చని కేంద్ర ప్రభుత్వ అధికారులు స్పష్టీకరించారు. హైదరాబాదు గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలోని కెరీర్ గైడెన్స్ కేంద్రం (సీజీసీ), ఫుడ్ ఇండస్ట్రీ కెపాపిటీ అండ్ స్కిల్ ఇనిషియేటివ్ (ఎఫ్ఐసీఎస్ఐ) సహకారంతో శుక్రవారం ఒకరోజు అప్రెంటిస్ షిప్ అవగాహన కార్యశాలను నిర్వహించాయి. విద్యార్థులకు అప్రెంటిస్ షిప్ అవకాశాలను పరిచయం చేయడంతో పాటు పరిశ్రమ యొక్క డిమాండ్లకు అనుగుణంగా వారిని సన్నద్ధం చేయడం లక్ష్యంగా సాగిన ఈ కార్యశాలలో కేంద్ర ప్రభుత్వంలోని పలు విభాగాల అధికారులు పాల్గొని, తగిన మార్గదర్శనం చేశారు

తెలంగాణ ప్రాంతీయ డైరెక్టరేట్ ఆఫ్ స్కిల్ డెవలప్ మెంట్ అండ్ ఎంటర్ ప్రెన్యూర్ షిప్ (ఆర్డీఎస్డీఈ) అధికారి వి.వి. సతీష్ రెడ్డి జాతీయ అప్రెంటిస్ షిప్ శిక్షణా పథకం (ఎన్ఏటీఎస్) గురించి పలు వివరాలను వెల్లడించారు. ఈ కార్యక్రమం నిర్మాణాత్మక, ఆచరణాత్మక పారిశ్రామిక శిక్షణ ద్వారా ఉపాధిని పెంచడంపై దృష్టి పెడుతుందని చెప్పారు. ఈ శిక్షణ విద్యా పరిజ్ఞానం, కార్యాలయ అవసరాల మధ్య ఉన్న అంతరాన్ని తగ్గిస్తుందని రెడ్డి వివరించారు. తాజా పట్టభద్రులు, డిప్లొమా పూర్తిచేసిన వారిని ఉద్యోగానికి సిద్ధం చేసేలా తగిన నైపుణ్యాలను అందిస్తుందని, స్వయంగా వ్యవస్థాపకులుగా ఎదిగేలా కూడా దోహదపడుతుందని చెప్పారు. ప్రాథమిక, ఉద్యోగ శిక్షణ వంటి రెండు విధాలుగా సాగే ఈ కార్యక్రమంలో ముందస్తు నైపుణ్య శిక్షణ లేని వారితో పాటు నిర్దిష్ట సాధనాలు, యంత్రాలు, పరికరాలను నిర్వహించడంలో నైపుణ్యాన్ని పెంపొందిస్తామన్నారు నైపుణ్యం కలిగి శ్రామిక శక్తిని నిర్మించడంలో అప్రెంటిస్ షిప్ పాత్రను వివరించడంతో పాటు, దానికి ఆన్ లైన్ ద్వారా ఎలా దరఖాస్తు చేయాలో మార్గదర్శనం చేసే వీడియోను జాతీయ నైపుణ్యాభివృద్ధి కార్పొరేషన్ (ఎన్ఎస్డీసీ) సమన్వయకర్త పూనమ్ వర్మ ప్రదర్శించారు. ఫుడ్ ఇండస్ట్రీ కెపాపిటీ అండ్ స్కిల్ ఇనిషియేటివ్ (ఎఫ్ఐసీఎస్ఐ) సీనియర్ మేనేజర్ పుష్పితా రాణా తమ కార్పొరేషన్ చేపడుతున్న పలు కార్యక్రమాలు, కోర్సుల వివరాలను వెల్లడించడంతో పాటు వివిధ అప్రెంటిస్ షిప్ నమూనాలను విడమరచి చెప్పారు. ఆహార రంగంలో ఆహార భద్రత నిర్వహణ వ్యవస్థలు (ఎఫ్ఎస్ఎంఎస్) శిక్షణ అవకాశాలను కూడా చర్చించారు. విద్యార్థులతో నిర్వహించిన ముఖాముఖిలో, కెరీర్ మార్గాలు, పరిశ్రమ అంచనాలు, నైపుణ్యాభివృద్ధి అవకాశాలపై లోతైన అవగాహనను ఆ అధికారులు కల్పించారు.కెరీర్ గైడెన్స్ సెంటర్ (సీజీసీ) డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ రమాకాంత బాల్ స్వాగతోపన్యాసంతో ఆరంభమైన ఈ కార్యక్రమం, లైఫ్ సైన్సెస్ విభాగం (ఫుడ్ సైన్స్ అండ్ టెక్నాలజీ) సమన్వయకర్త డాక్టర్ జి. నిహారిక వందన సమర్పణతో ముగిసింది. సీజీసీ డైరెక్టర్ డాక్టర్ కె. మమతా రెడ్డి, ఫుడ్ సైన్స్ విద్యార్థులు, పలువురు అధ్యాపకులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ప్రతిభ స్కూల్లో వరలక్ష్మి వ్రతం వేడుకలు





**జిన్నారం,వాస్తవ తెలంగాణ న్యూస్:** జిన్నారం మున్సిపాలిటీలోని ప్రతిభ విద్యానికేతన్ హైస్కూల్లో శుక్రవారం వరలక్ష్మి వ్రతం వేడుకలు రక్షాబంధన్ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ సార శ్రీనివాస్ ఆధ్వర్యంలో వరలక్ష్మి మాత ప్రత్యేక పూజ కార్యక్రమాలు విద్యార్థులు అధ్యాపక బృందం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ సార శ్రీనివాస్ మాట్లాడుతూ లక్ష్మీదేవి కరుణాకటాక్షాలు అందరిపై ఉండాలని ఆకాంక్షించారు. జిన్నారం ప్రతిభ స్కూల్లో రక్షాబంధన్ ఉత్సవాలుసంస్కృతి సాంప్రదాయాలకు మన దేశం గొప్ప నిదర్శనమని జిన్నారం ప్రతిభ విద్యానికేతన్ హై స్కూల్ ప్రిన్సిపాల్ సార శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం మండల కేంద్ర మైన జిన్నారంలో గల ప్రతిభ విద్యానికేతన్ హై స్కూల్లో రక్షాబంధన్ కార్యక్రమాన్ని సంప్రదాయ సిద్ధంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిన్నారం ప్రతిభ విద్యానికేతన్ హై స్కూల్ ప్రిన్సిపల్ సార శ్రీనివాస్ విద్యార్థులు అధ్యాపకులు పాల్గొన్నారు.

# గాజులరామారంలో పండుగ సాయన్న జయంతి వేడుకలు

**కుత్బుల్లాపూర్ ఆగస్టు 08 (వాస్తవ తెలంగాణ)**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం చౌరస్తాలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో పండుగ సాయన్న జయంతి వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. పండుగ సాయన్న జయంతి ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు .ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ... తెలంగాణ రాబిన్ హుడ్ గా ప్రజా వీరుడుగా ఆయనను కీర్తించారు అని గుర్తు చేస్తూ పండుగ సాయన్న పేద ప్రజల కోసం నిలబడి ఆధిపత్య వర్గాలపై యుద్ధం చేశాడన్నారు. భారత స్వతంత్ర ఉద్యమ కాలంలో నిజాం రాజ్యంలో జరిగిన తిరుగుబాట్లు ఉద్యమాలలో ఆయన పోరాటం ఒక చరిత్ర అంతేకాకుండా ఆనాడు బహుజనుల ఐక్యత అభివృద్ధికై పండుగ సాయన్న ఆధ్వర్యంలో సహపంక్తి భోజన కార్యక్రమాలు వంటివి ఏర్పాటు చేసి బహుజన పేద ప్రజల ఆకలిని తీర్చారన్నారు.



ఆయన 38 ఏళ్ళ జీవిత చరిత్రను పాఠ్య పుస్తకాలలో చేర్చి రాబోవు తరాలకు ఆయన చరిత్రను తెలియజేయాలన్నారు. పండుగ సాయన్న జయంతి, వర్ధంతి వేడుకలను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించి, ఆయన విగ్రహాల ఏర్పాటుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం మేడ్చల్ జిల్లా అధ్యక్షులు దొంతుల రమేష్ ముదిరాజ్ , ముదిరాజ్ జర్నలిస్ట్ సంఘం మేడ్చల్ జిల అధ్యక్షులు సుగ్రీవుడు ముదిరాజ్ , కార్యదర్శి బక్కని పాండురంగం ముదిరాజ్, ఎన్.ఎం.ఆర్ యువసేన కుత్బుల్లాపూర్ అధ్యక్షులు పుట్టి శివ ముదిరాజ్ , ముదిరాజ్ యువ నాయకులు విష్ణువర్ధన్ ముదిరాజ్ , కిష్టయ్య ముదిరాజ్, భూపేష్ ముదిరాజ్, గోపాల్ ముదిరాజ్, సంజయ్ ముదిరాజ్, కార్తీక్ ముదిరాజ్, దత్తు ముదిరాజ్ తదితరులు, స్థానికులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి ఎమ్మెల్యే కృష్ణారావు



**కూకట్ పల్లీ ఆగస్టు 08 (వాస్తవ తెలంగాణ)** కూకట్ పల్లీ ఎమ్మెల్యే కార్యాలయంలో శుక్రవారం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక నేపథ్యంలో గెలుపే లక్ష్యంగా కూకట్ పల్లీ నియోజకవర్గానికి సంబంధించిన కార్పొరేటర్లకు ఎర్రగడ్డ డివిజన్ బూత్ స్థాయి బాధ్యతలను కేటాయించి బిఆర్ఎస్ పార్టీ హయాంలో ఆనాటి ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో కేటీఆర్ సారధ్యంలో హైదరాబాద్ నగరాన్ని ఏ విధంగా అభివృద్ధి చేసుకున్నాము నేడు నిరుపేదలు బ్రతికే పరిస్థితి లేదని కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు కారణంగా చిరు వ్యాపారస్తుల నుంచి పెద్ద స్థాయి వ్యాపారాలు కూడా దెబ్బతినడం.. అన్ని మౌలిక సదుపాయాలు కల్పించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని గుర్తు చేస్తూ అభివృద్ధిని కేసీఆర్ ఏ విధంగా చేసి చూపించారో ఆ నాటి పరిపాలన గుర్తుకు తేవాలని.. ప్రజలంతా కూడా కాంగ్రెస్ ప్రభుత్వంతో విసిగి పోయారని తిరిగి మళ్ళీ జూబ్లీహిల్స్ లో బిఆర్ఎస్ పార్టీ జెండా ఎగరేద్దాం అని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ సతీష్ అరోరా.. నియోజకవర్గ కార్పొరేటర్లు ముద్దం నరసింహ యాదవ్ ,ఆవుల రవీందర్ రెడ్డి, జూపల్లి సత్యనారాయణ, పండాల సతీష్ గౌడ్, మందడి శ్రీనివాసరావు పగడాల శిరీష మహేశ్వరి , సబియా , మేడ్చల్ జిల్లా మైనార్టీ అధ్యక్షులు మహమ్మద్ గౌసుద్దీన్ మాజీ కార్పొరేటర్లు పగుడాల బాబురావు ,తూము శ్రవణ్ కుమార్ ఎర్రగడ్డకు చెందిన బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..

# పెండింగ్ పనులను త్వరితగా పూర్తి చేయాలి పిఏసి చైర్మన్ అరికెపూడి గాంధీ

**కూకట్ పల్లీ ఆగస్టు 08 (వాస్తవ తెలంగాణ)**
కూకట్ పల్లీ సర్కిల్ పరిధిలోని కూకట్ పల్లీ, వివేకానంద నగర్, హైదర్ నగర్, ఆల్విన్ కాలనీ డివిజన్ల పరిధిలో పలు సమస్యలు అభివృద్ధి పనులపై కూకట్ పల్లీ జోన్ జోనల్ కార్యాలయంలో సమీక్షా సమావేశంలో జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ డీసీ శ్రీ గంగాధర్ , కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు , ఇంజనీరింగ్ విభాగం , విద్యుత్ విభాగం, టౌన్ ప్లానింగ్ విభాగం, స్ట్రీట్ లైట్స్ విభాగం అధికారుల తో కలిసి సమీక్షా సమావేశం లో చైర్మన్ ఆరెకపూడి గాంధీ పాలుగోన్నారు.పి ఏ సి చైర్మన్ మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గం కూకట్ పల్లీ సర్కిల్ పరిధిలోని డివిజన్ లలో నెలకొన్న పలు సమస్యలు మరియు చేపట్టవలసిన పలు అభివృద్ధి పనుల పై జోనల్ కమిషనర్ తో చర్చించరు , పెండింగ్ లో ఉన్న పనులు త్వరితగతిన పూర్తయ్యేలా అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని, అసంపూర్తిగా మిగిలిపోయిన పనులు త్వరితగతిన పూర్తయ్యేలా చూడలని , అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని,అవసరమైతే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి



తీసుకువెళ్లి అధిక మొత్తంలో నిధులు మంజూరు అయ్యేలా కృషి చేస్తానని, పనులలో వేగం పెంచాలనరు.విద్యుత్ విభాగం మరియు ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులు సమన్వయంతో పనిచేయాలని, ఉషముళ్ళపూడి కమాన్ నుండి సిక్కుల బస్తి వరకు ఎల్లమ్మ బండ రోడ్డు విస్తరణలో భాగంగా రోడ్డు పక్కన గల విద్యుత్ స్థంబాలను స్థాన భ్రంశం చర్యలను వెంటనే చేపట్టాలని బాగ్ అమీర్ పెట్రోల్ బంక్ నుండి హైదర్ నగర్ మహేంద్ర షో రూమ్ వరకు సర్వీస్ రోడ్డు ను పునరుద్ధరించాలని, సర్వీస్ రోడ్డు విస్తరణ పనులు త్వరితగతిన చెప్పటి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలనరుహైదర్ నగర్ లోని మిత్ర హిల్స్ నుండి ఎన్టీఆర్ సర్కిల్ వరకు రోడ్డు విస్తరణ పనులు చేపట్టాలనిలేక్ వ్యూ బార్ నుండి నవోదయ కాలనీ మీదుగా ప్రేమ్ సరోవహార్ వరకు లింక్ రోడ్డు నిర్మాణం చేపట్టాలని యుద్ధప్రాతిపదికన పనులు చేపట్టలివర్షాకాలంను దృష్టిలో పెట్టుకొని ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి అధికారులు ఎస్ ఈ చిన్నా రెడ్డి, ఈ ఈ గోవర్ధన్, టౌన్ ప్లానింగ్ ఏసీపీ జి షాన్ , విద్యుత్ అధికారులు మాణిక్యాలరావు, ప్రసాద్ కన్స్ట్రక్షన్ శ్యామ్ మనోహర్, బిమలి ంగప్ప, ప్రశాంత్, స్ట్రీట్ లైట్స్ స్వప్న తదితరులు పాల్గొన్నారు

# అమ్మవార్ల దయతో ప్రతి ఒక్కరు సుఖసంతోషాలతో ఉండాలి

**- అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం**



**కూకట్ పల్లీ ఆగష్టు 08 (వాస్తవ తెలంగాణ) కూకట్ పల్లీ సర్కిల్** బాలానగర్ డివిజన్ ఇంద్రానగర్ లో శ్రీ నల్ల పోచమ్మ, మైసమ్మ తల్లి విగ్రహ, బొడ్రాయి ప్రతిష్ఠాపనోత్సవం వేద మంత్రోచ్ఛరణల మధ్య ఘనంగా నిర్వహించారు. ఆలయని సందర్శించి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించిన టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం, వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య స్వామివారి విగ్రహ పునఃప్రతిష్ఠ కార్యక్రమం సంప్రదాయబద్ధంగా జరగగా, పుణ్యహవచనం, అభిషేకాలు, హోమాలు, శాంతి పాఠాలతో ఆలయం ఆధ్యాత్మికతతో మార్మోగింది. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ ఆపదల నుండి ఆదుకునే అమ్మవార్ల అనుగ్రహంతో ప్రజలంతా సుఖసంతోషాలతో విరాజిల్లాలని అన్నారు. గ్రామానికి పునాది బొడ్రాయి అని, పూర్వ కాలం నుండి బొడ్రాయికి ఎంతో ప్రతిష్ఠ ఉందన్నారు. ఆధ్యాత్మిక భావాలు, దైవ చింతన సమాజంలో శాంతికి దోహదం చేస్తాయని, ప్రతి ఒక్కరు భక్తి భావాలను అలవర్చుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏ బ్లాక్ అధ్యక్షులు పి. నాగిరెడ్డి, డివిజన్ అధ్యక్షులు మధు గౌడ్, గోవు అరుణ వెంకట్ రెడ్డి దంపతులు, దేవాలయ కమిటీ చైర్మన్ అత్తికారి మల్లేష్, తిరుపతయ్య, రాము, గిరి సాగర్, శేఖర్ రెడ్డి, అర్జున్, రాజు, సురేందర్, ఆలయ కమిటీ సభ్యులు, స్థానికులు, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# తూప్రాన్ 5వ వార్డ్ రోడ్డు దుస్థితి.





**- గుంతల మయంగా మారిన ఆర్డీవో కార్యాలయం ప్రధాన రహదారి.**

**తూప్రాన్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ :** తూప్రాన్ మున్సిపల్ పట్టణంలోని ఐదవ వార్డు లోని మోర్ సూపర్ మార్కెట్ నుండి ఆర్డీవో కార్యాలయం వరకు రోడ్డు మరి అద్వానంగా మారిందని ఐదవ వాడు కాలనీవాసులు అన్నారు, తూప్రాన్ ఆర్డీఓ కార్యాలయం కి వెళ్ళే ప్రధాన మార్గం వర్షాలకు భారీ గుంతలమయం కావడంతో చిన్నపాటి వర్షానికి వచ్చిన నీరు అందులో చేరి చుట్టూ ప్రక్కల శ్రీనివాస్ నగర్,విద్య నగర్,డబుల్ బెడ్ రూం ఇళ్లకు వెళ్ళే ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారు.బారీగా రోడ్డు గుంతల మయం కావడంతో అందులో వర్షపు నీరు చేరడంతో రాకపోకలకు తీవ్ర ఆటకం కలుగుతుందని కాలనీ వసూలు ఆగ్రహం వ్యక్తం



చేస్తున్నారు.వెంటనే సంబంధిత అధికారులు స్పందించి రోడ్డుకు శాశ్వత మరమత్తులు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు.ముఖ్యంగా ఆర్డీవో కార్యాలయంలో పనుల కోసం, డబల్ బెడ్ రూమ్ లకు వెళ్ళే ప్రజలకు ఇదే ప్రధాన రహదారి కావడం తో ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు, వారికి రోడ్డు గుంతల మయం కావడం పెద్ద సమస్యగా మారిందని పలువురు కాలనీ వాసులు వాపోతున్నారు.ఇప్పటికైన అధికారులు స్పందించి మరమ్మతులు చేయాలని కోరుతున్నారు.

# మెడినోవా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ లో వాస్కులర్ సర్జరీ విభాగాన్ని అందుబాటులోకి తెచ్చిన మెడిసిటీ గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్




**మేడ్చల్ వాస్తవ తెలంగాణ** మేడ్చల్ పట్టణంలోని మెడినోవా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ లో మరింత మెరుగైన సేవలు అందించడంలో మేడినవా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఒక అడుగు ముందుకు వేసిందని చెప్పుకోవచ్చు ఈ సందర్భంగా చైర్మన్ పి.ఎన్.రెడ్డి మరియు డాక్టర్ సత్యేంద్ర మాట్లాడుతూ వాస్కులర్ సర్జరీ విభాగాన్ని అందుబాటులోకి తెచ్చిన మెడిసిటీ గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ అనుబంధ సంస్థ అయినటువంటి మెడినోవ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ తో కలిసి మేడ్చల్ పరిసర ప్రాంతాల ప్రజలకి ఈ వేరికోస్ వేన్స్ వల్ల జరిగే అనర్థాలనుంచి కాపాడుకునేందుకు మొట్టమొదటిసారిగా మేడ్చల్ పట్టణంలో మెడినోవ హాస్పిటల్ లో ఈ యొక్క అడ్వాన్స్ వాస్కులర్ సర్జరీ నీ విభాగాన్ని అందుబాటులోకి తెచ్చామని మెడిసిటీ గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ గతంలో ఎన్నో సేవలు ప్రజలకు అందిస్తూ మేడ్చల్ లో పరిసర ప్రాంతాల్లో ఉన్నటువంటి గ్రామాల ప్రజలకి వాస్కులర్ సర్జరీ విభాగాన్ని అందుబాటులోకి తెచ్చామని మేడినవా గ్రూప్ ఆఫ్ సంస్థ వెల్లడించారు ఈ సదా అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు.

# పలు సమస్యలపై పాదయాత్ర చేసిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్



**కూకట్ పల్లీ ఆగస్టు 08 (వాస్తవ తెలంగాణ)** కూకట్ పల్లీ సర్కిల్ ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని కాలనీ లలో వరద నీరు వచ్చి ఇబ్బందిగా పడుతున్న కాలనీ వాసులు డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ దృష్టికి తీసుకురాగా కార్పొరేటర్ ఆల్విన్ కాలనీ ఫేస్ 2, ధరణి నగర్, ఎన్టీఆర్ నగర్, ఎల్లమ్మబండ మొదలగు కాలనీ లలో పర్యటించి జి.ఎచ్.ఎం.సి సిబ్బందితో వరద నీరును తొలగించి సమస్యలు పరిష్కరించారు . ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ కాలనీ వాసులకు వాహనదారులకు ఇబ్బంది కలగకుండా, ట్రాఫిక్ నిలిచిపోకుండా వరదనీటిని క్లియర్ చేయాల న్నారు అకాల వర్షాలతోఎటువంటి ఇబ్బందులు కలిగిన,(ఎలక్ట్రికల్, రోడ్డు, డ్రైనేజీ, మంచి నీటి) వంటి సమస్య లు ఎదురైన, వెంటనే సంబంధిత అధికారులకు, కార్యాలయంకు సంప్రదించాలని తెలియచేసారు. వర్షాలను దృష్టిలో పెట్టుకొని లోతట్టు ప్రాంతాల పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని జిహెచ్ఎంసి అధికారులు మాన్ సున్ ఎమర్జెన్సీ టీమ్స్ , డిజాస్టర్ మేనేజ్మెంట్ సిబ్బంది ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలనరు. ఈ కార్యక్రమంలో సమ్మారెడ్డి, భాస్కర్ రెడ్డి, పోశెట్టిగౌడ్, ఖాజా, ఖలీమ్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# రెండు లక్షల 50 వేల రూపాయల ఎల్ఓసి అందజేసిన ఎమ్మెల్యే జిఎంఆర్



**పటాన్చెరు,వాస్తవ తెలంగాణ న్యూస్:** నిరుపేదలకు కార్పొరేట్ వైద్యం అందించడంలో ముఖ్యమంత్రి సహాయనిధి వరప్రదాయనిగా నిలుస్తోందని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. జిన్నారం మండలం మాదారం గ్రామానికి చెందిన టి. స్వప్న గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. మెరుగైన వైద్య చికిత్స కోసం స్థానిక శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ద్వారా ప్రభుత్వానికి దరఖాస్తు చేసుకున్నారు ఈ మేరకు ప్రభుత్వం మంజూరు చేసిన రెండు లక్షల 50 వేల రూపాయల ఎల్ఓసిని శుక్రవారం క్యాంపు కార్యాలయంలో స్వప్న కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే జిఎంఆర్ చేతుల మీదుగా అందజేశారు.

# హిమాయత్‌సాగర్ నాలుగు గేట్లు ఎత్తివేత మూసీకి జలకళ

**హైదరాబాద్ :** హైదరాబాద్ నగర శివార్లలో ఉన్న హిమాయత్ సాగర్‌కు వరద పోటెత్తింది. ఎగువన కురుస్తున్న భారీ వర్షాలకు హిమాయత్ సాగర్ వరద పోటెత్తడంతో.. నిన్న రాత్రి 10 గంటలకు ఒక గేటును ఎత్తారు. తాజాగా ఇవాళ ఉదయం 10 గంటలకు మరో మూడు గేట్లను ఎత్తేశారు. మొత్తం 17 గేట్లలో ఇప్పటి వరకు 4 గేట్లను ఎత్తి దిగువకు నీటిని విడుదల చేశారు.దీంతో మూసీ నదికి వరద పోటెత్తింది. వరద నీటితో మూసీకి జలకళ వచ్చింది. మూసీ ఉధృతంగా ప్రవహిస్తున్న నేపథ్యంలో నదీ పరివాహక ప్రాంతాల ప్రజలను అధికారులు, పోలీసులు అప్రమత్తం చేశారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు.హిమాయత్ సాగర్ పూర్తిస్థాయి నీటిమట్టం 1763.5 అడుగులు కాగా, ప్రస్తుత నీటిమట్టం 1763.1 అడుగులుగా ఉంది. ప్రాజెక్టు ఇన్‌ఫ్లో 4 వేల క్యూసెక్కులు కాగా, ఔట్ ఫ్లో 1044 క్యూసెక్కులుగా ఉంది. తాజాగా ఎత్తిన మూడు గేట్లను కూడా ఒక అడుగు మేర ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు.

# దళితులపై పోలీసుల దాడి పై సమగ్ర దర్యాప్తు చేయాలి.

**- రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అదేశం**





**తూప్రాన్, చేగుంట,వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్** :మెదక్ జిల్లా చేగుంట మండలం బోనాల కొండాపూర్ గ్రామా%శీ%లో దళితుల పై పోలీసులు చెసిన దాడి పై సమగ్ర దర్యాప్తు జరపాలని రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య ఆదేశించారు. మెదక్ జిల్లా చేగుంట మండలం బోనాల కొండాపూర్ దళితుల పై బైంసా, చేగుంట పోలీసులు చెసిన దాడి పై శుక్రవారంనాడు రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య విచారణ జరిపారు.ఈసందర్భంగా పోలీసుల దాడి పై బాధితులు చంద్రం, రత్న ,సంజివ్,గ్రామస్తులు వివరించారు. మఫ్టీలో వచ్చిన బైంసా ఐడి పార్టీ పోలీసులు మా కుమారుడు సురేష్ ను పెట్రోల్ తీసుకురమ్మని ఫొన్ చెయించి పిలిపించుకొని చిత్రహింసలకు కు గురి చేసిన వారిని పట్టుకొనికి ప్రయత్నించగా ఇద్దరు పారిపోయి ఒకరు దొరికితే పొలీసులు అని చెప్పగానె గ్రామ పెద్దలకు అప్పజెప్పగా చేగుంట పోలీసులకు సమాచారం ఇవ్వగా ఎస్.ఐ.చైతన్య రెడ్డి ఎలాంటి విచారణ చేయకుండా నే లాఠి చార్జి చేశారని ,బూతులు తిట్టారని,బాధితులు కన్నిటి పర్యంతమయ్యారు.మహిళ పొలీసులు లేకుండానే తనను అరెస్టు చెసి తల వెంట్రుకలు పట్టి లాగరని బాధితురాలు రత్న వివరించారు. స్టేషను లో కులం పేరుతో దూషించి అత్యాచారం చెయిస్తానని ఎస్.ఐ బెదిరింపులకు పాల్పడ్డారని తెలిపారు. దళితులంటె పొలీసులు ఎమైన చేయచ్చు నా అని బాధితుడు చంద్రం ప్రశ్నించారు. మఫ్టీలో వచ్చి బైంసా పోలీసులు దొంగల్లాగా దళితయువకుడి పై దాడి చేశారని డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ వివరించారు. చేగుంట పోలీసులు దళిత వాడ పై పడి దౌర్జన్యానికి పాల్పడ్డారని చర్యలు తీసుకొవాలని కమిషన్ చైర్మన్ కు వివరించారు. తుప్రాన్ డిఎస్ పి నరేందర్ గౌడ్ మాట్లాడుతూ తమకు సమాచారం లేకుండా బైంసా ఐడి పార్టి పోలీసులు బి.కొండాపూర్ కు మైనర్ బాలిక కిడ్నాప్ కేసులో నిందితుల కొసం వచ్చారని ఈ సందర్భంగా జరిగిన పరస్పర దాడి పై విచారణ వ్యక్తం చేస్తున్నట్లు ప్రకటించారు. పొలీసుల పై దాడి చేయడం వారికి గాయాలు కావడంతోనె వివాదం జరిగి%శీ%దని పోలీసులకు కొన్ని అధికారాలు వున్నాయని చెప్పగా డిబిఎఫ్ నేత శంకర్ చట్ట ప్రకారం పోలీసులకు కొట్టె అధికారం లేదని ఒక వైపు ఫ్రెండ్లి పోలీసులమని చెప్పుకుంటా దళితుల పై దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండించారు.బాధితుల పై బనాయించిన అక్రమ కేసులను ఎత్తివేయాలని,పోలీసుల వెధింపుల కు మైసయ్య మరణించినందున పోలీసుల పై హత్య నేరంతో పాటు,ఎస్సీ,ఎస్టి అత్యాచారాల నిరోధక చట్టం కింద కేసులు నమోదు చెయాలని చైర్మన్ కు విన్నవించారు.అందరి వాదనలు ఒపిక గా విన్న రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య మాట్లాడుతూ బైంసా పోలీసుల తప్పిదం,చేగుంట పొలీసుల అతి ఉత్సాహం వల్ల నే దళితుల పై దాడి జరిగినదని ఈ సంఘటన పై సమగ్ర దర్యాప్తు జరపాలని పొలీసులను అదేశించారు. దాడి బాధకరమని విచారం వ్యక్తం చేశారు.జిల్లా ఎస్.పి,కలెక్టర్ లతో చర్చించి తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. బాధిత కుటుంబాన్ని అదుకొవాలని తుప్రాన్ ఆర్డిఓ జయచంద్రారెడ్డి,చేగుంట తహసీల్దారు శ్రీ కాంత్ లను ఆదేశించారు. ఈ కార్యక్రమం లో రామయం పేట సి.ఐ,వెంకట రాజ గౌడ్,దళిత సంఘాల నాయకులు దుబాషి సంజివ్,సామల అశొక్, కొండి స్వామి,బ్యాగరి వేణు,బండారు రాజు ,పుట్ట రాజు, గ్రామ నాయకులు రాజిరెడ్డి,శ్రీ నివాస్ తదితరులు పాల్గొన్నారు

# బాంబు పేల్చిన తెలంగాణ బీజేపీ చీఫ్




**హైదరాబాద్, ఆగస్ట్ 08:** తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రాంచందర్ రావు బాంబు పేల్చారు. బీఆర్ఎస్ పార్టీకి చెందిన ఐదుగురు ఎమ్మెల్యేలు బీజేపీలో చేరేందుకు తమతో టచ్‌లో ఉన్నారని తెలిపారు. ఆ ఎమ్మెల్యేలు ఎవరనేది త్వరలో చెబుతామన్నారు. ఆ ఎమ్మెల్యేలు.. మా పార్టీలో చేరే తేదీలు సైతం తెలియజేస్తామని చెప్పారు. శుక్రవారం హైదరాబాద్‌లో ఏబీఎన్‌తో రాష్ట్ర బీజేపీ చీఫ్ రాంచందర్ రావు మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీ నాయకత్వంపై నమ్మకం లేక తమ వైపు వారు చూస్తున్నారని పేర్కొన్నారు. అయితే ఆ పార్టీ నుంచి ఐదుగురు ఎమ్మెల్యేలే కాదని.. ఆ సంఖ్య మరింత పెరిగే అవకాశముందన్నారు. ఆగస్ట్ 10వ తేదీన బీజేపీలో అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు చేరనున్నారని తెలిపారు. బీజేపీలో చేరికలకు ఇది ఆరంభం మాత్రమేనని స్పష్టం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల ముందు ఇలా పార్టీలో చేరే వారి సంఖ్య భారీగా పెరుగుతుందని ఆయన జోస్యం చెప్పారు.ఫోన్ ట్యాపింగ్ కేసును సీబీఐకి అప్పగిస్తేనే అసలు దోషులు బయటకు వస్తారని ఆయన అభిప్రాయపడ్డారు. ఓటమి భయంతోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లడం లేదన్నారు. అయితే ఓటర్ల జాబితా అంశంపై కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలు అయన అసహనానికి పరాకాష్టగా తెలంగాణ బీజేపీ చీఫ్ అభివర్ణించారు. బీసీల మీద ప్రేమ.. సీఎం రేవంత్ రెడ్డికి కొత్తగా వచ్చిందంటూ వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు

# కేటీఆర్‌కు రాఖీ కట్టిన లగచర్ల ఆడబిడ్డ జ్యోతి



**హైదరాబాద్:** భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు కొడంగల్ నుంచి వచ్చిన గిరిజన సోదరీమణులు రాఖీ కట్టి తమ కృతజ్ఞతను చాటుకున్నారు. ప్రభుత్వం తమ జీవితాలను, జీవనాధారమైన వ్యవసాయ భూములను లాక్కున్నప్పుడు, తమకు ఒక అన్నలా అండగా నిలిచిన కేటీఆర్‌కు రాఖీ కట్టామని వారు తెలిపారు. కొడంగల్ మండలం లగచర్ల గ్రామం రోటిబండ తండాకు చెందిన జ్యోతి, మరికొంతమంది మహిళలు కేటీఆర్ నివాసానికి వెళ్లి రాఖీ కట్టారు. లగచర్ల భూ పోరాటం సమయంలో నిండు గర్భిణిగా ఉన్న జ్యోతిపై రాష్ట్ర ప్రభుత్వ అధికారులు, పోలీసులు దౌర్జన్యం చేశారని, ఆమె భర్తను జైలుకు పంపిన, సమయంలో కేటీఆర్ ఢిల్లీ వెళ్లి పలు కమిషన్లకు ఫిర్యాదులు చేసి, జ్యోతితో పాటు లగచర్ల గిరిజనులకు, పేద రైతన్నలకు జరుగుతున్న అన్యాయాన్ని ఢిల్లీ వేదికగా ఎండగట్టారు. దీని ఫలితంగా, ప్రభుత్వం భూసేకరణను వెనక్కి తీసుకుందని వారు తెలిపారు. కేసుల కారణంగా జైలుపాలైన లగచర్ల సోదర సోదరీమణులందరికీ కేటీఆర్ అన్నగా అండగా నిలబడి, న్యాయ సహాయం అందించారని, అందరినీ జైలు నుంచి విడిపించారని వారు తెలియజేశారు.రాఖీ కట్టిన సందర్భంగా జ్యోతి తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు. 'ప్రభుత్వం మా భూములు లాక్కొని అన్ని వైపుల నుంచి దాడులు చేసి, మా కుటుంబ సభ్యులను జైల్లో పెడితే, నిండు గర్భిణిగా ఉన్న నాకు కేటీఆర్ అన్న అండగా నిలబడ్డారు. దగ్గరుండి నా బాగోగులు చూసుకున్నారు. నా ఆరోగ్యంతో పాటు నా ప్రసవం వరకు, నా బిడ్డ 'భూమి నాయక్' యోగక్షేమాల కోసం ఒక సొంత సోదరుడిలా అన్ని బాధ్యతలు తీసుకున్నారు' అని జ్యోతి కన్నీళ్లు పెట్టుకున్నారు. కేటీఆర్ మేనమామలా తన బిడ్డకు పేరు పెట్టారని జ్యోతి సంతోషం వ్యక్తం చేశారు. కేటీఆర్ తనకు దేవుడు ఇచ్చిన సోదరుడని ఆమె అన్నారు. కేవలం తమకు మాత్రమే కాకుండా, రాష్ట్రంలో ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరికీ ఆయన అన్నలా ఆదుకుంటారని, అలాంటి కేటీఆర్‌కు, ఈరోజు ఆయన ఇంటికి వచ్చి రాఖీ కట్టడం తమకు చాలా సంతోషంగా ఉందని జ్యోతి తెలిపింది.

# బీసీ రిజర్వేషన్‌ను బేషరతుగా అమలు చేయాలి : ఆర్.జనార్ధన్



**ఆలేరు టౌన్, ఆగస్టు 08 :** బీసీ రిజర్వేషన్లపై తెలంగాణ శాసన సభ ఆమోదాన్ని కేంద్ర ప్రభుత్వం బేషరతుగా ఆమెదించి, అమలు చేయాలని సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి ఆర్.జనార్ధన్, డివిజన్ కార్యదర్శి ఇక్కిరి సహదేవ్ డిమాండ్ చేశారు. పార్లమెంట్‌లో బిల్లు పెట్టాలని, 9వ షెడ్యూల్డ్ లో చేర్చడానికి రాజ్యాంగ సవరణ చేయాలన్నారు. శుక్రవారం ఆలేరులో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. బీసీ పరిధిలో ఉన్న ముస్లిం రిజర్వేషన్లను, వారికి గల చట్టబద్ధతను బీజేపీ వ్యతిరేకిస్తోందని ఆరోపించారు. 42 శాతం రిజర్వేషన్లలో ముస్లిం లను తొలగించమని, బీసీలకు మొత్తంగా 42 శాతం ఉండాలని అంటున్నాయని ఆ విధంగా బీసీల రిజర్వేషన్ పెంపుదలను బీజేపీ అడ్డుకుంటుందన్నారు. ఆర్డినెన్సుపై రాష్ట్ర గవర్నర్ సంతకం చేయలేదని, గవర్నర్ స్పందన సహేతుకంగా లేదన్నారు. బీసీ సంఘాలుగా, వ్యక్తులుగా ఉన్న ప్రముఖులు అవకాశవాదంతో భిన్న వాదనలు వినిపిస్తున్నారని దుయ్యబట్టారు. రాజ్యాంగ హక్కుగా వెనుకబడిన కులాలు, ముస్లింలు రిజర్వేషన్లను సుదీర్ఘకాలంగా అనుభవిస్తున్నారని, సచార్ కమిటీ నివేదిక తదనంతరం బీజేపీ ప్రభుత్వం ముస్లింల పట్ల తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేయడమే కాకుండా విద్వేషాన్ని రెచ్చగొడుతుందని ఆరోపించారు. బొల్లోజు అయోధ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన సంతాప సభలో పార్టీ మండల కార్యదర్శి ఊట్ల కొండలరావు మాట్లాడుతూ.. బొల్లోజు అయోధ్య మరణంతో కమ్యూనిస్టు పార్టీ ఒక నిబద్ధత కలిగిన నాయకుడిని కోల్పోయిందన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఆయన చేసిన పోరాటాలు శ్లాఘనీయమన్నారు. అనంతరం మడుపల్లికి చెందిన వేల్పుల కొండ 23వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పంగా శేషగిరిరావు, జల్లా బ్రహ్మం, తలారి రమేశ్, కొండూరి నాగేశ్వరరావు, అన్నవరపు సత్యనారాయణ, ఊట్ల రామకృష్ణ, సీపీఐ మడుపల్లి గ్రామ శాఖ కార్యకర్తలు పాల్గొన్నారు.బీసీ సంఘాలు, వ్యక్తులు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడికి ఐక్య ఆందోళనలు చేపట్టాలని, అందుకు సీపీఐ (ఎం.ఎల్) న్యూ డెమోక్రసీ సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. కులగణన, జనగణనను కేంద్ర ప్రభుత్వం చేపట్టాలన్నారు. వారి వారి జనాభాను పరిగణలోకి తీసుకుని రిజర్వేషన్లలో తగిన మార్పులు చేయాలని డిమాండ్ చేశారు.

# : ట్రాఫిక్ అలర్ట్ భారీ వర్ష సూచన ఈ మార్గాల్లో వెళ్లారో.




**హైదరాబాద్:** నగరంలో నేడు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. భారీ వర్షాల కారణంగా లోతట్టు ప్రాంతాలన్నీ జలమయ్యే అవకాశం ఉంది. ఈ మేరకు ట్రాఫిక్‌కు అంతరాయం కలిగే అవకాశం కూడా ఉంది. సాయంత్రం భారీ వర్షం కురిస్తే పలు ఏరియాల్లో తీవ్ర ట్రాఫిక్ సమస్య ఏర్పడే అవకాశం ఉంది. అమీర్‌పేట్, బేగంపేట్, రసూల్‌పురా, మాదాపూర్, గచ్చిబౌలి, రాయదుర్గం, లింగంపల్లి, చందానగర్, మియాపూర్, శిల్పారామం, నెక్టార్ గార్డెన్, మాదాపూర్ సీవోడీ, మాదాపూర్ ఐకియా, గచ్చిబౌలి బయోడైవర్సిటీ, కేపీహెచ్‌బీ దారుల్లో ట్రాఫిక్ సమస్య తలెత్తవచ్చు. వాహనదారులు ట్రాఫిక్ సమస్యను దృష్టిలో ఉంచుకుని ప్రయాణించటం ఉత్తమం.నిన్న నీట మునిగిన నగరం..భారీ వర్షాల కారణంగా (గురువారం) హైదరాబాద్ నగరం నీట మునిగింది. లోతట్టు ప్రాంతాలన్నీ నదుల్ని తలపించాయి. మణికొండ మున్సిపాలిటీలో పలు కాలనీలు నీట మునిగాయి. సెల్లార్లలోకి సైతం భారీగా వరద నీరు వచ్చి చేరింది. పుప్పాల గూడలో 35 అడుగుల భారీ గోడ కూలింది.

# సృష్టి ఫెర్టిలిటీ కేసు

## విశాఖలో శిశువుల అక్రమ రవాణా




**విశాఖపట్నం:** సృష్టి ఫెర్టిలిటీ కేసు రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తోంది. శిశువుల అక్రమ రవాణా, మధ్యవర్తుల హస్తంతో నడిచిన ఈ అమానవీయ ఘటనలో అరెస్టుల పర్వం కొనసాగుతోంది. విశాఖ కేంద్రంగా జరిగిన ఈ స్కాంలో ఇప్పటి వరకూ ఆరుగురు వ్యక్తులను పోలీసులు అరెస్ట్ చేశారు. తాజాగా, హైదరాబాద్ పోలీసులు విచారణలో భాగంగా విశాఖలో ముగ్గురు మధ్యవర్తులు అయిన విజయ్, సరోజ, రత్నాలలను అరెస్టు చేశారు. ఈ మధ్యవర్తులు శిశువుల కొనుగోలు, అమ్మకాల్లో కీలకంగా వ్యవహరించినట్లు ఆధారాలు లభించాయని సమాచారం.సృష్టి ఫెర్టిలిటీ సెంటర్ వ్యవహారంలో, నవజాత శిశువులను పేద కుటుంబాల నుంచి తీసుకొని, దరఖాస్తు చేసుకున్న జంటలకు పెద్ద మొత్తాలకు విక్రయించినట్లు పోలీసులు గుర్తించారు. ఇది పూర్తిగా వ్యాపార ధోరణితో నడిచిన శిశువుల అక్రమ ముఠాగా భావిస్తున్నారు.ఈ కేసులో మరొక షాకింగ్ విషయమేమిటంటే, డాక్టర్ నమ్రత స్నేహితులు అయిన డాక్టర్ రమ్య, డాక్టర్ రవిలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వీరిద్దరూ శిశువుల అక్రమ రవాణా వ్యవహారంలో ప్రత్యక్ష, పరోక్షంగా భాగమయ్యారన్న ఆరోపణలపై అరెస్ట్ చేశారు. డాక్టర్ రవి, ప్రస్తుతం కేజీహెచ్ ఆసుపత్రిలో అనస్థీషియా విభాగంలో పని చేస్తున్నారు. ఇటువంటి బాధ్యత గల స్థాయిలో ఉన్న వైద్యులు కూడా అక్రమ కార్యకలాపాల్లో నిమగ్నమయ్యారన్న ఆరోపణలు ప్రస్తుతం చర్చనీయాంశమవుతున్నా యి.ఈ కేసులో ఇంకా పలువురిపై అనుమానాలు ఉన్నాయని, వీరిలో కొంతమంది రాజకీయ, సామాజికంగా బలమైన వారిగా ఉన్నారని పోలీసులు భావిస్తున్నారు. విశాఖలో ఇంకా అరెస్టులు పెరిగే అవకాశం ఉందని పోలీస్ వర్గాలు వెల్లడించాయి.

# వైసీపీ నేతల దాడి బాధితుడు పవన్ మిస్సింగ్



**తిరుపతి:** దళిత యువకుడు పవన్‌పై వైసీపీ నేత భూమన కరుణాకర్ రెడ్డి అనుచరులు దారుణంగా దాడి చేసిన ఘటన రాష్ట్ర వ్యాప్తంగా సంచలనంగా మారిన సంగతి తెలిసిందే. ఈ దాడికి సంబంధించిన వీడియోలు సైతం నెట్టింట్లో హల్‌చల్ చేశాయి. ఈ ఘటనపై పోలీసు శాఖ సైతం సీరియస్‌గా తీసుకుంది. అయితే, ప్రస్తుతం బాధితుడు పవన్ ఆచూకీ తెలియడం లేదు. దీంతో అతడి తల్లిదండ్రులు తల్లడిల్లిపోతున్నారు. తన బిడ్డ పవన్ కోసం అల్లాడుతున్న తల్లి నీలం సునీత భావోద్వేగంతో అతడి కోసం ఓ వీడియో విడుదల చేసింది.ఆ వీడియోలో బాధితుడి తల్లి ఏం మాట్లాడారంటే..'అరే పవన్ నేను మీ అమ్మని మాట్లాడుతున్నాను.. నువ్వు ఎక్కడున్నా దయచేసి తిరుపతికి రా... బాబు. నిన్ను ఇబ్బంది పెట్టిన వారిని పోలీసులు అరెస్టు చేశారు. నిన్ను కొట్టి ఆ వీడియోలు అన్నీ మీ ఫ్రెండ్స్ ద్వారా నాకు పంపడం వల్లే కదా పోలీస్ వాళ్ళ దగ్గరికి వచ్చి ఫిర్యాదు చేసాము. నీకు ఎలాంటి భయము అవసరం లేదు.. నాన్న.. నీకు చేతులెత్తి మొక్కుతున్నాను.. నువ్వెక్కడున్నా దయచేసి ఇంటికి రా నాన్న. నువ్వు ఇబ్బంది పడుతున్నావంటే మాకు ఫోన్ చెయ్ నాన్న.. మేమే అక్కడికి వచ్చి నిన్ను తీసుకు వస్తాము.. మీ నాన్న... నేను నిద్ర, అన్నం మానేసి నీకోసం వెతుకుతున్నాము నాన్న...దయచేసి మాకు ఫోన్ చేయరా.. మేము వచ్చి నిన్ను తీసుకువచ్చుకుంటాము'. అంటూ ఎమోషనల్ అయ్యారు.

# నిరుద్యోగులకు ఏపీపీఎస్సీ మరో కీలక అప్‌డేట్




**అమరావతి, ఆగస్ట్ 8:** రాష్ట్రంలో పలు ఉద్యోగ నియామకాలకు ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (ఏపీపీఎస్సీ) త్వరితగతిన ఏర్పాట్లు చేస్తుంది. తాజాగా ఉద్యోగ నియామకాలకు సంబంధించి మరో కీలక ప్రకటన చేసింది. ఇటీవల కాలుష్య నియంత్రణ మండలిలో అసిస్టెంట్ ఎన్విరాన్‌మెంటల్ ఇంజినీర్ ఉద్యోగాల భర్తీకి రాత పరీక్ష నిర్వహించిన సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా ఇటీవల మెరిట్‌లిస్టును విడుదల చేసింది. ఎంపిక చేసిన అభ్యర్థుల అర్హతల ధ్రువపత్రాల పరిశీలన ఆగస్టు 19, 2025న జరగనున్నట్లు ప్రకటన జారీ చేసింది. ఎంపికైన అభ్యర్థులకు విజయవాడలోని ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (ఏపీపీఎస్సీ) కార్యాలయంలో ధ్రువపత్రాల పరిశీలన నిర్వహించనుంది. ఈ మేరకు ఏపీపీఎస్సీ ప్రకటనలో తెలిపింది. ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలు కమిషన్ అధికారిక వెబ్‌సైట్‌లో పొందు పరచినట్లు కమిషన్ కార్యదర్శి ఓ ప్రకటనలో తెలిపారు.తెలంగాణ ఆర్జీయూకేటీల్లో స్పోర్ట్స్, ఎన్‌సీసీ విద్యార్థుల ఎంపిక జాబితా విడుదల.

# రాబందులు వచ్చేశాయ్



**చిలమత్తూరు(అనంతపురం):** టేకులోడు ప్రాంతంలో పరిశ్రమల ఏర్పాటు కోసం ప్రభుత్వం భూసేకరణ ప్రారంభించింది. రైతులు సాగులో ఉన్న 600 ఎకరాల అసైన్డ్ భూములను సేకరిస్తోంది. ఎకరానికి రూ. 12,66,067లుగా ప్రభుత్వం పరిహారాన్ని అందిస్తోంది. ఇదే అదనుగా కొందరు దళారుల అవతారం ఎత్తి అమాయక రైతులను టార్గెట్ చేస్తున్నారు. ప్రధానంగా చిన్న చిన్న భూసమస్యలు ఉన్న రైతులను గుర్తించి వారికి లేనిపోని భయాలను పుట్టిస్తున్నారు. భూమి వివాదాస్పదంగా ఉందని, పరిహారం ఇవ్వడం కుదరదని తమతో కలిస్తే అధికారులతో మాట్లాడి పరిహారం అందేలా చేస్తామని చెప్తున్నారు.ఒకవేళ తమతో కలిసిరాకపోతే మీ భూమికి పరిహారం వెనక్కి పోతుందని భయపెడుతున్నారు. తహసీల్దార్ కార్యాలయంలో పనిచేసే ఇద్దరు అధికారులు దళారులు తీసుకువచ్చే వివాదాస్పద భూముల రైతులను మరింత భయపెడుతున్నారు. దీంతో అమాయక రైతులు పరిహారం రాదేమోనన్న ఆందోళనతో దళారీలు చెప్పినట్లు వింటున్నారు. రైతులను, తహసీల్దార్ కార్యాలయంలో పని చేసే ఇద్దరు అధికారులను ఒకచోట కూర్చోబెట్టి పరిహారం అందేవిధంగా చేస్తున్నందుకు లక్షల్లో వసూలు చేస్తున్నట్లు సమాచారం.సెటిల్‌మెంట్లతో రంగంలోకి..టేకులోడు సెజ్‌లో భూవివాదాలు లేకపోయినా వారసులు, హక్కుదారులు అంటూ కొత్త వ్యక్తులను తెరపైకి తీసుకుచ్చి కొత్త వివాదాలను సృష్టిస్తున్నారు. భూసమస్య ఉన్నట్లు తహసీల్దార్ కార్యాలయంలో అర్జీలు ఇప్పించి పరిహారం అందకుండా నిలుపుదల చేస్తున్నారు. అనంతరం సెటిల్‌మెంట్ల పేరుతో రంగంలోకి దిగుతున్నారు. ఎకరానికి రూ. లక్ష నుంచి రూ. 2 లక్షల వరకు కమీషన్ మాట్లాడుకొని భూవివాదాన్ని సెటిల్ చేస్తున్నట్లు సమాచారం. అయితే ఇందులో ఓ ఇద్దరు అధికారుల పాత్ర క్రియాశీలకంగా ఉన్నట్లు పుకార్లు వస్తున్నాయి

# వైసీపీకి వైఎస్ రాజశేఖర్ రెడ్డికి సంబంధం లేదు షర్మిలా హాట్ కామెంట్

**విజయవాడ:** చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి మరోసారి కీలక వ్యాఖ్యలు చేశారు. కూటమి ప్రభుత్వంపై కోపాన్ని వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాల మీద చూపిస్తుందని ఆరోపించారు. ఆమె (శుక్రవారం) మీడియాతో మాట్లాడారు. అసలుకి ఏం సంబంధం అని నిలదీశారు.మహానేత పేరు పెట్టినంత మాత్రాన ఏమైనా ఆయన వారి సొత్తా.. లేక పేటెంట్ రైటా అని షర్మిలా ప్రశ్నించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఒక గొప్ప ముఖ్యమంత్రి అని గుర్తు చేశారు. చివరి క్షణం దాకా తన జీవితాన్ని ప్రజల కోసమే త్యాగం చేసిన ప్రజా నాయకుడని కీర్తించారు. తెలుగు ప్రజల గుండెల్లో ఆయనది చెరగని ముద్ర అని తెలిపారు. సంక్షేమ పథకాల అమలులో ఈ దేశానికి దిశా నిర్దేశం అని పేర్కొన్నారు. ప్రజాక్షేమమే పరమావధిగా చివరి దాకా పరితపించిన గొప్ప వ్యక్తి వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని చెప్పుకొచ్చారు.ఇంతటి ప్రజాభిమానం కలిగిన గొప్పనాయకుడిని నీచ రాజకీయాలు చేసే వారితో కలిపి ఆపాదిస్తారా.. అని షర్మిలా మండిపడ్డారు.ఆయన




విగ్రహాల మీద కక్ష రాజకీయాలు చేస్తారా అని ప్రశ్నించారు.

నందిగామ గాంధీ సెంటర్‌లో మహానేతవిగ్రహాన్ని తొలగించడం దుర్మార్గమని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ చర్యను ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నామని స్పష్టం చేశారు.ఉమ్మడి రాష్ట్రంలో మహానేత మరణం తర్వాత నాటి ప్రభుత్వం అక్కడ విగ్రహాన్ని ఏర్పాటు చేసిందని షర్మిలా గుర్తు చేశారు.విగ్రహం చుట్టూ అక్రమంగా వేసుకున్న సెట్టింగులు తొలగించుకోమని సూచించారు. కానీ ఇదే సాకుగా చూపి విగ్రహాల మీద చేయివేస్తే.. చూస్తూ ఊరుకునేది లేదని ఆమె హెచ్చరించారు. విగ్రహాలకు సంబంధం లేదని స్పష్టం చేశారు. తొలగించిన చోట వెంటనే వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాన్ని తిరిగి ఏర్పాటు చేయాలని.. ప్రభుత్వాన్ని షర్మిలా డిమాండ్ చేశారు.

# పులివెందుల జడ్పీటీసీ ఉపఎన్నికలో నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

- ఘర్షణపై ఇరువర్గాలకు చెందిన 66 మందిపై కేసు నమోదు
- అనుమతి లేని ర్యాలీ చేసిన 150 మందిపైనా..
- 200 మంది బైండోవర్
- పులివెందుల డీఎస్పీ మురళీనాయక్

**పులివెందుల(కడప):** జడ్పీటీసీ ఉపఎన్నికల సందర్భంగా ఎన్నికల నియమావళిని ఎవరు ఉల్లంఘించినా కఠిన చర్యలు తప్ప వని పులివెందుల డీఎస్పీ మురళీనాయక్ హెచ్చరించారు. గురువారం డీఎస్పీ తన కార్యాలయం లో విలేకరులతో మాట్లాడారు. పులివెందుల ప్రాంతంలో ఎన్నికలు అంటే కొంత ఉద్రిక్త పరిస్థితులు ఉంటాయని అందరికీ తెలుసన్నారు. ఎటు వంటి అవాంఛనీయ సంఘటనకు పాల్పడినా ఉపేక్షించమన్నారు. పులివెందుల సబ్ డివిజన్ పరిధిలో ఇప్పటికి 200 మందిపై బైండోవర్ కేసు లు నమోదు చేశామన్నారు.ట్రబుల్‌మాంగర్స్, రౌడీషీటర్లపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. బుధవారం నల్లగొండువారిపల్లెలో ఇరువర్గాల మధ్య వాగ్వాదం చోటు చేసుకుని ఘర్షణకు దారి తీసిందన్నారు. వైసీపీ నాయకులైన వేల్పుల రా మలింగారెడ్డి, హేమాద్రిరెడ్డి మరికొంతమంది



మారణాయుధాలతో హత్యాయత్నానికి పాల్పడ్డా రని, కులం పేరుతో దూషించారని టీడీపీ నా యకుడు నల్లగొండువారిపల్లెకు చెందిన ధనుంజయ్ ఫిర్యాదు చేయడంతో 50 మందిపై కేసు నమోదు చేశామన్నారు.అలాగే వేల్పుల రామలింగారెడ్డి ఫి ర్యాదు మేరకు జయభరత్‌రెడ్డి, అక్కులగారి విజయ్, కిరికిరి బాష, సత్యంరెడ్డి, శేషారెడ్డితో పాటు మొత్తం 16మందిపై కేసు నమోదు చేశామన్నా రు. బుధవారం సాయంత్రం కడప ఎంపీ అవినాశ్‌రెడ్డి, వేంపల్లె సతీశ్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, చిన్నప్ప తదితరులు జనసమీకరణ చేసుకుని ప్రజారవాణాకు ఇబ్బంది కలిగిస్తూ, పోలీసులపై నినాదాలు చేసుకుంటూ పోలీస్‌స్టేషన్‌కు ర్యాలీగా వచ్చారన్నారు.ఎన్నికల కోడ్ ఉల్లంఘించడంతో 150మందిపై ఎంపీడీవో కృష్ణమూర్తి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామన్నారు. రెండు రోజులక్రితం తుమ్మలపల్లెకు చెందిన మండల ఉపాధ్యక్షుడు విశ్వనాథరెడ్డి టీడీపీలో చేరిన సందర్భంగా తనను బెదిరించారంటూ ఫిర్యాదు చేయడంతో వైఎస్ భాస్కర్‌రెడ్డి, దేవిరెడ్డి శంకర్‌రెడ్డి, బండి రాఘ వరెడ్డి, గంగాధర్‌రెడ్డిలపై కేసు నమోదు చేశామన్నారు. ఎన్నికల సమయంలో ఇబ్బందులకు గురిచేసే వారందరిపై ప్రత్యేక నిఘా ఉంటుందన్నారు. వారు ఏ పార్టీ అయినా చర్యలు తప్పవన్నారు.

# పులివెందుల ఎన్నిక ఏకపక్షం కాదు.

**కడప:** పులివెందుల నియోజకవర్గ మంటే వైఎస్ కుటుంబానికి కంచుకోట అని చెబు తుంటారు. దివంగత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 1978లో రాజకీయ అరంగేట్రం చేశారు. అప్పటి నుంచి వైఎస్ కుటుంబాన్ని పులివెందుల నియోజకవర్గం ఆదరి స్తూ వస్తోంది. ఇక్కడ ప్రతి ఎన్నికా హింసాత్మకం గా సాగుతోందనే విషయం చరిత్ర చూస్తే తెలు స్తుంది. అయితే పులివెందుల నియోజక వర్గంలో ప్రజలు కూడా టీడీపీని ఆదరించారు. ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికలు జరిగితే నచ్చిన పార్టీకి ఓటుతో తీర్పు చెబుతామని పులివెందుల నియోజకవర్గ ప్ర జలు గతంలో నిరూపించారు. 1983లో టీడీపీ ఆవి ర్భవించిన తరువాత ఆ పార్టీకి కూడా నియోజక వర్గంలో చెక్కుచెదరని ఓటు బ్యాంకు ఉంది. దివంగత వైఎస్, జగన్ సునామీలో కూడా ఆ పార్టీ ఓటు బ్యాంకు అలాగే కనిపిస్తూ వచ్చింది. ఇప్పుడు పులివెందులలో జరుగుతున్న జడ్పీటీసీ ఉప ఎన్నికల నేపథ్యంలో మళ్లీ పులివెందులపై రాజకీయ చర్చ నడుస్తోంది.పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీ స్థా నాలకు ఈనెల 12న ఉప ఎన్నికలు జరగనున్నాయి. పులవెందులలో టీడీపీ నుంచి మాజీ ఎమ్మెల్సీ బీటెక్ రవి సతీమణి లతారెడ్డి, వైసీపీ నుంచి హేమంత్‌రెడ్డి బరిలో ఉన్నారు. వైఎస్ కుటుంబం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఇక్కడ స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయాలన్నా కత్తిమీద సాముగా ఉన్నట్లు చెబుతారు. జగన్ హయాంలో నామినేషన్లు వేసే సమయంలోనే రణరంగంగా మారింది. ఇప్పుడు కూటమి ప్రభుత్వంలో అందరూ స్వేచ్ఛగా నామినేషన్లు వేశారు. 11 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు.పులివెందుల రసవత్తరంపులివెందుల అసెంబ్లీ ఎన్నికల్లో వైఎస్ కుటుంబాన్ని జనం ఆదరిస్తూ వస్తున్నప్పటికీ లోకల్‌బాడీలో టీడీపీ అభ్యర్థులను కూడా ఓట్లు వేసి గెలిపించు కున్నారు. 1995లో జరిగిన జడ్పీటీసీ, మండల పరి షత్ ఎన్నికల్లో వేముల, వేంపల్లె, లింగాల జడ్పీటీసీ స్థానాలను టీడీపీ గెలుచుకుంది. అలాగే వేముల, వేంపల్లె




మండల పరిషత్ స్థానాలను కూడా కైవ సం చేసుకుంది. ఇప్పుడు జరుగుతున్న ఉప ఎన్నిక ల నేపథ్యంలో వరుసగా జరుగుతున్న పరిణామా లు అసెంబ్లీ ఎన్నికలను తలపిస్తున్నాయి పులివెం దుల జడ్పీటీసీకి ఆరు గ్రామ పంచాయతీల పరిధి లో 10,400 ఓట్లు ఉన్నాయి. వైసీపీలో బలమైన టీడీపీ నేతలందరూ వరుసగా టీడీపీ గూటికి చేరు తున్నారు. గత ఏడాది జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో టీడీపీకి 2,166 ఓట్లు పోలయ్యాయి. వైసీపీకి 5,955 ఓట్లు వచ్చాయి. ప్రస్తుతం ఉప ఎన్నికల నేపథ్యం లో పలువురు వైసీపీ నుంచి టీడీపీలోకి రావడం, అధికారపార్టీ కావడంతో టీడీపీ బలపడుతూ వస్తోంది. దీంతో ఈ ఎన్నిక ఇప్పుడు హాట్‌టాపిక్‌గా మారింది. టీడీపీ, వైసీపీ దీనిని ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయి.ఎంపీ అవినాశ్‌రెడ్డి వైసీపీ గెలుపు బాధ్యతలను భుజస్కంధాలపై వేసుకున్నారు. అదే సమయంలో టీడీపీ నుంచి మాజీ ఎమ్మెల్సీ బీటెక్ రవి, జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి, ఎమ్మెల్సీ రామగోపాల్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి, ఇతర టీడీపీ నేతలు వ్యూహాత్మకంగా ముందుకు వెళుతున్నారు. ఇటీవల జరిగిన వరుస పరిణామాలతో పులివెందుల ఎన్నిక తారాస్థాయికి చేరింది. ఇది ఒకరి అడ్డా కాదు అంటూ గతంలో టీడీపీ గెలుచుకున్న వైనాన్ని గుర్తు తెచ్చుకుంటున్నారు. మొత్తానికి పులివెందుల పోరు రసవత్తరంగా మారుతోంది .ఒంటిమిట్టలో నువ్వా నేనా.ఒంటిమిట్ట జడ్పీటీసీ స్థానాన్ని కైవసం చేసుకునేందుకు టీడీపీ, వైసీపీ నువ్వా నేనా అంటూ ముందుకు పోతున్నాయి. టీడీపీ నుంచి అద్దలూరు ముద్దుక్రిష్ణారెడ్డి పోటీ చేస్తుండగా వైసీపీ నుంచి ఇరగంరెడ్డి సుబ్బారెడ్డి బరిలో ఉన్నారు. ఇక్కడ వైసీపీ తమ అభ్యర్థిని ముందుగానే ఖరారు చేసింది. దీంతో కడప, అన్నమయ్య జిల్లాలకు చెందిన వైసీపీ నేతలు ఒక విడత ఇంటింటి ప్రచారాన్ని పూర్తిచేశారు. టీడీపీ ఆలస్యంగా అభ్యర్థిని ఖరారు చేసింది. శుక్రవారం నుంచి టీడీపీ ప్రచారం ముమ్మరం చేయనుంది.గ ఎరువారం సాయంత్రం మంత్రులు బీసీ జనార్ధనరెడ్డి, రాంప్రసాద్‌రెడ్డి, ఎమ్మెల్సీ దీపక్‌రెడ్డి ఒంటిమిట్టలో నేతలతో సమావేశమై గెలుపు వ్యూహంపై చర్చించారు. ఇక్కడ మొత్తం 24,606 ఓట్లు ఉన్నాయి. 13 గ్రామ పంచాయతీలున్నాయి. బీసీ ఓటర్లు అధికంగా ఉన్నారు. ఇక టీడీపీ మండలాన్ని ఆరు యూనిట్లుగా విభజించి నేతలకు బాధ్యతలు అప్పజెప్పింది. వైసీపీ రెండో విడత పెట్టనుంది. ఎమ్మెల్యే ఆకేపాటి అమరనా?థరెడ్డి ప్రచార బా?ధ్యతలు పర్యవేక్షిస్తున్నారు. పోలింగ్ దగ్గరపడడంతో ఎత్తులకు పై ఎత్తులు వేసుకుంటూ ముందుకు వెళుతున్నారు.

# శ్రీవాణి భక్తుల కోసం కొత్త విధానం ఏరోజుకారోజే దర్శనం

**తిరుమల:** తిరుమల శ్రీవారి దర్శనం కోసం ప్రత్యేకంగా వీఐపీల సౌకర్యార్థం అమలు చేస్తున్న శ్రీవాణి టికెట్ల కేటాయింపులను భక్తులకు మరింత చేరువ చేసే దిశగా మెరుగైన సౌకర్యాలను అందించేందుకు టీటీడీ ఆధునిక పద్ధతులను ఆలంబిస్తోంది. ఆఫ్లైన్ విధానంలో ప్రతిరోజు 800 టికెట్లను తిరుమలలో కేటాయిస్తున్న పద్ధతిని భక్తులకు సౌకర్యవంతంగా ఇటీవలే మార్పులు చేపట్టారు. 10.500 రూపాయలు చెల్లిస్తున్న ఈ సౌకర్యాల కల్పనలో టీటీడీ అడిషనల్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ సిహెచ్ వెంకయ్య చౌదరి భక్తుల ఇబ్బందులను స్వయంగా పరిశీలించి అధ్యయనం చేసిన అనంతరం ఇకపై శ్రీవాణి టికెట్లను క్యూ లైన్ లో గంటలు తరబడి వేచి ఉండి ఇబ్బందులు పడకుండా భక్తులకు సుదర్శనం టోకెన్ల కంకణాల తరహాలో భక్తులకు ముంజేతికి డిజిటల్ టోకెన్లను కట్టేలాగా నిర్ణయం తీసుకున్నారు.ఉదయాన్నే ఈ టోకెన్లు పొందిన భక్తులు గంటల తరబడి వేచి ఉండే అవసరం లేకుండా వారి ఇతరత్రా పనులు చూసుకుని దర్శనానికి వెళ్లే సమయంలోపుగా ఏ సమయంలోనైనా టికెట్లు పొందే అవకాశాన్ని కల్పిస్తారు. ఇందుకోసం ఉదయాన్నే క్యూలైన్లో వచ్చిన వారికి ఫస్ట్ కం ఫస్ట్ అనే పద్ధతిలో 800 మంది భక్తులకు టోకెన్ తరహాలో డిజిటల్ కంకణాన్ని చేతికి కడతారు. అందులో సీరియల్ నెంబర్ తో



పాటు భక్తుల వివరాలు కూడా సిస్టంలో నమోదు చేసిన అనంతరం పంపిణీ చేస్తారు. మరో వారం రోజులు లోపుగా ఈ తాజా నిర్ణయాన్ని భక్తులకు అందుబాటులోకి తీసుకొచ్చేందుకు అధికారులతో అడిషనల్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ సిహెచ్ వెంకయ్య చౌదరి ఏర్పాట్లపై సమీక్షిస్తున్నారుప్రస్తుతం శ్రీవాణి టికెట్లను పొందేందుకు తిరుమలలోని హెచ్ వి డి సి ప్రాంతంలో ప్రత్యేకంగా ఆధునికరించిన కార్యాలయాన్ని కూడా కొద్ది రోజుల క్రితమే ప్రారంభించారు. ఇక్కడ శ్రీవాణి టికెట్లను తీసుకున్న రోజు కాకుండా మరుసటి రోజున శ్రీవారి దర్శనాన్ని కల్పించే పద్ధతికి స్వస్తి పలికి ఏ రోజు కా రోజు ఉదయం టికెట్లు తీసుకుంటే సాయంత్రం నాలుగు గంటలకు శ్రీవారి దర్శనానికి అనుమతించే విధంగా ఇటీవలే మార్పులు తీసుకొచ్చారు పావురం గూడు ఇంట్లో ఉండడం శుభమా? అశుభమా? పావురం కనిపిస్తే సంకేతంఇంట్లో వెదురు మొక్కని పెంచుకోవడానికి వాస్తు నియమాలున్నాయని తెలుసా అయినప్పటికీ రోజు రోజుకి శ్రీవాణి టికెట్లకు భక్తుల నుంచి విశేష స్పందన లభిస్తోంది. ఈ టికెట్లను పొందేందుకు ఉదయం 6 గంటల నుండి భక్తులు క్యూ కడుతున్నారు. అయితే టీటీడీ మాత్రం ఉదయం 10 గంటలకు టికెట్ల పంపిణీ ప్రారంభిస్తోంది. నాలుగు లైన్లతో కూడిన టికెట్ల కౌంటర్లను శ్రీవాణి టికెట్లు కార్యాలయంలో ఏర్పాటు చేశారు. అయినప్పటికీ భక్తుల తాకిడి అధికం కావడం చివరకు ఎనిమిది వందల టికెట్లు కేటాయింపు పూర్తయి మిగిలిన వారికి మొండి చేయి చూపాల్సి రావడం పై టీటీడీ అధికారులకు ఒక విధంగా ఒత్తిడి ఏర్పడుతోంది. ఒత్తిడి మాట ఎలా ఉన్నా భక్తులకు గంటలు గంటలు వేచి ఉండాల్సిన పరిస్థితి లేకుండా శ్రీవాణి టిక్కెట్ల కేటాయింపుల్లో మెరుగైన సౌకర్యాలు కల్పించి పది నిమిషాల్లో టికెట్లు పొంది సౌకర్యంగా దేవుడు దర్శనానికి వెళ్లే విధంగా అడిషనల్ ఈవో వెంకయ్య చౌదరి ఏర్పాట్లు చేపట్టారు.

# కెనడాలో గత 5 ఏళ్లలో 1200 మంది భారతీయులు మృతి



**టొరంటో:** కెనడా లో గత అయిదేళ్లలో 1203 మంది భారతీయ పౌరులు మృతిచెందినట్లు కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. 2020– నుంచి 2024 మధ్య ఈ మరణాలు సంభవించాయి. చాలా వరకు మరణాలు ఓల్డేజ్ సమస్యలు, అనారోగ్యం వల్ల నమోదు అయినట్లు పార్లమెంట్‌లో ప్రభుత్వం పేర్కొన్నది. అయితే ఇదే సమయంలో సుమారు 757 మంది భారతీయులకు చెందిన భౌతికకాయాలను కెనడా నుంచి ఇండియాకు తీసుకువచ్చినట్లు విదేశాంగ శాఖ సహాయ మంత్రి కీర్తి వర్దన్ సింగ్ తెలిపారు.రాజ్యసభలో అడిగిన ఓ ప్రశ్నకు మంత్రి కీర్తివర్దన్ లిఖిత పూర్వక సమాధానం ఇచ్చారు. రికార్డుల ప్రకారం ఎంత మంది భారతీయులు కెనడాలో మృతిచెందారో చెప్పాలని విదేశాంగ శాఖను ఎంపీలు ప్రశ్నించారు. యాక్సిడెంట్లు, హింస, సూసైడ్లు, మర్డర్ల లాంటి అసహజ మరణాలు కూడా చోటుచేసుకున్నట్లు మంత్రి తెలిపారు. ప్రతి ఏడాది సంభవించిన మరణాల సంఖ్యను వెల్లడించారు. 2020లో 120, 2021లో 160, 2022లో 198, 2023లో 336, 2024లో 389 మంది ప్రాణాలు కోల్పోయారు.

# సీఎం స్టాలిన్ కీలక నిర్ణయం జాతీయ విద్యా విధానానికి స్వస్తి




**చెన్నై :** తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ కీలక నిర్ణయం తీసుకున్నారు. కేంద్ర ప్రభుత్వం, తమిళనాడు మధ్య హిందీ వివాదం కొనసాగుతున్న నేపథ్యంలో స్టాలిన్ జాతీయ విద్యా విధానానికి స్వస్తి పలికారు. తమిళనాడు రాష్ట్ర ప్రజల కోసం సొంతంగా స్టేట్ ఎడ్యుకేషన్ పాలసీని ఆవిష్కరించారు. కేంద్రం తీసుకొచ్చిన నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీకి కౌంటర్‌గా స్టాలిన్ స్టేట్ ఎడ్యుకేషన్ పాలసీని ప్రవేశపెట్టబోతున్నారు.చెన్నైలోని అన్నా సెంటినరీ లైబ్రరీ ఆడిటోరియంలో నూతన స్టేట్ ఎడ్యుకేషన్ పాలసీని స్టాలిన్ శుక్రవారం ఆవిష్కరించారు. కేంద్రం చెబుతున్న త్రిభాషా సూత్రాన్ని తోసిపుచ్చుతూ ద్విభాషా అజెండాతో ఈ ఎడ్యుకేషన్ పాలసీని రూపొందించారు. 2022లో రిటైర్డ్ జడ్జి జస్టిస్ మురుగేశణ్ నేతృత్వంలో 14 మంది సభ్యుల కమిటీని ఏర్పాటు చేసి, నూతన విద్యావిధానాన్ని రూపొందించాలని ఆదేశించగా, ఈ కమిటీ గతేడాది తమ ప్రతిపాదనలను సీఎం స్టాలిన్‌కు అందజేసింది. మురుగేశణ్ కమిటీ అందించిన రిపోర్టును క్షుణ్ణంగా పరిశీలించిన అనంతరం తాజాగా ఇవాళ స్టేట్ ఎడ్యుకేషన్ పాలసీని ఆవిష్కరించారు స్టాలిన్.స్టేట్ ఎడ్యుకేషన్ పాలసీలోని ముఖ్యాంశాలు..మాతృభాషతో పాటు ఇంగ్లీష్, ఏఐ, సైన్స్‌కు అధిక ప్రాధాన్యత ఇచ్చారు. నీట్‌ను తీవ్రంగా వ్యతిరేకిస్తున్న తమిళనాడు ప్రభుత్వం.. కొత్త విద్యా విధానంలో ప్రవేశ పరీక్షకు బదులుగా మార్కుల ఆధారంగా ప్రవేశాలు కల్పించాలని నిర్ణయించారు. 11, 12వ తరగతుల మార్కుల ఆధారంగా యూజీ కోర్సుల్లో ప్రవేశాలు కల్పించనున్నారు. 3, 5, 8 తరగతులకు పబ్లిక్ పరీక్షలు నిర్వహించాలన్న ప్రతిపాదనను కమిటీ తోసిపుచ్చింది.డ్రాపౌట్ రేటు పెరిగే అవకాశం ఉందని అభిప్రాయపడింది

# అలహాబాద్ హైకోర్టు జడ్జి ఇష్యూ- సీజేఐ గవాయ్ లేఖతో ఆదేశాలను వెనక్కు తీసుకున్న సుప్రీంకోర్టు



**అలహాబాద్:** హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ప్రశాంత్ కుమార్‌కు క్రిమినల్ కేసులు అప్పగించవద్దని సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసిన విషయం తెలిసిందే. దీనిపై జస్టిస్? జేబీ పార్దివాలా నేతృత్వంలోని ధర్మాసనానికి భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్? బీఆర్ గవాయ్ ఓ లేఖ రాశారు. అందులో జస్టిస్ ప్రశాంత్ కుమార్ విషయంలో ఇచ్చిన ఆదేశాలను పునఃపరిశీలించాలని కోరారు. దీనితో ఆగస్టు 4న తాము ఇచ్చిన ఆదేశాల్లోని 2 పేరాలను సర్వోన్నత న్యాయస్థానం తొలగించింది.దీనిపై జస్టిస్ పార్దివాలా, "దేశ ప్రజల మనస్సుల్లో మన న్యాయవ్యవస్థ గౌరవం ఉండేలా చూసుకోవడమే లక్ష్యంగా ఆగస్టు 4న మేము ఉత్తర్వులు ఇచ్చాం. ఇది మన న్యాయవ్యవస్థపై విశ్వాసం బలోపేతం చేయడంలో తోడ్పడుతుంది. అయితే సీజేఐ రాతపూర్వకంగా అభ్యర్థన చేసినందున, ఆయనపై గౌరవంతో, మేము ఆగస్టు 4న ఇచ్చిన ఆదేశాల్లోంచి వరుసగా 25, 26 పేరాలను తొలగిస్తున్నాము. అయితే మేము ఈ పేరాగ్రాఫ్?లను తొలగిస్తున్నప్పటికీ, వీటిని పరిశీలించే బాధ్యతను హైకోర్టు ప్రధాన న్యాయమూర్తికి వదిలేస్తున్నాం. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తికి రోస్టర్ నిర్ణయించే అధికారం ఉంటుందని మేము అంగీకరిస్తున్నాం. మేము జారీ చేసిన ఆదేశాలు కూడా హైకోర్టు పారిపాలనాధికారంలో ఎలాంటి జోక్యం చేసుకోలేదని మేము స్పష్టం చేస్తున్నాం. అయితే సంస్థాగతంగా చట్ట పాలనను ప్రభావితం చేసే పరిస్థితులు ఏర్పడినప్పుడు కచ్చితంగా సర్వోన్నత న్యాయస్థానం జోక్యం చేసుకుంటుంది." అని అన్నారు.జస్టిస్ ఆర్.మహాదేవన్ దీనిపై స్పందిస్తూ, "ఆ ఆదేశాలు న్యాయమూర్తి తప్పు లేదా పొరపాటుకు సంబంధించిన విషయం కాదు. అవి న్యాయవ్యవస్థపై గౌరవం, విశ్వాసాన్ని కాపాడే దృక్పథంతో జారీ చేసిన ఆదేశాలు" అని స్పష్టం చేశారు."ఈ దేశంలో ప్రజలు న్యాయం కోసం వివిధ న్యాయస్థానాలను ఆశ్రయిస్తారు. అందులో 90 శాతం మంది కేవలం హైకోర్టుల వరకు మాత్రమే రాగలుగుతారు. కేవలం 10 శాతం మంది మాత్రమే న్యాయం కోసం సుప్రీంకోర్టు వరకు వస్తారు. అందుకే న్యాయవ్యవస్థ చట్టానికి అనుగుణంగా పనిచేయాలని, అసంబద్ధమైన, అహేతుకమైన ఆదేశాలు ఇవ్వరాదని ఆశిస్తుంటారు. కనుక సంస్థాగత విశ్వసనీయతను కాపాడుకోవడం హైకోర్టు బాధ్యత. ఒకవేళ కోర్టులో న్యాయపాలన సరిగ్గా కొనసాగించకపోతే లేదా న్యాయాన్ని రక్షించకపోతే, అది మన దేశ న్యాయ వ్యవస్థకే ఇబ్బంది ఏర్పడుతుంది" అని సర్వోన్నత న్యాయస్థానం పేర్కొంది.ఏ స్థాయిలోనైనా న్యాయమూర్తులు అందరూ సమర్థవంతంగా పనిచేయాలని, తమ విధులను శ్రద్ధగా నిర్వర్తించాలని, రాజ్యాంగపరమైన మంచిని నేరవేర్చడానికి ఎల్లప్పుడూ ప్రయత్నించాలని సుప్రీంకోర్టు సూచించింది. తమ ఉత్తర్వు కాపీని అలహాబాద్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తికి పంపాలని ధర్మాసనం తన రిజిస్ట్రీని ఆదేశించింది.

# ధరాలీ సహాయక చర్యల్లో ఇస్రో సహకారం రెస్క్యూ టీమ్స్‌కు శాటిలైట్ చిత్రాలు




**ఉత్తరకాశీ జిల్లా :** ధరాలీ గ్రామాన్ని ఇటీవల జలప్రళయం పెను విషాదంలోకి నెట్టింది. ఖీర్ గఢ్, భాగీరథీ నదులు ఉప్పొంగడంతో వరద నీరు ఒక్కసారిగా గ్రామాన్ని ముంచెత్తింది. పూర్తిగా పర్వత ప్రాంతాల్లో ఉన్న ధరాలీ గ్రామం బురదలో కూరుకుపోయింది. వరదలో పలు ఇండ్లు కొట్టుకుపోయాయి. మరికొన్ని ఇళ్లను బురద కప్పేసింది. ఈ ఘటనలో ఐదుగురు మరణించారు. వంద మందికిపైగా గల్లంతయ్యారు.దాంతో గల్లంతైన వారిని గుర్తించేందుకు రెస్క్యూ అపరేషన్ కొనసాగుతోంది. ఈ రెస్క్యూ ఆపరేషన్‌లో భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ కూడా తనవంతు సహకారం అందిస్తోంది. ధరాలీ గ్రామానికి సంబంధించిన శాటిలైట్ చిత్రాలను రెస్క్యూ టీమ్స్‌కు ఇస్తోంది. ఆ శాటిలైట్ చిత్రాల ఆధారంగా గ్రామంలో భవనాలు ఉన్న ప్రాంతాలను గుర్తించి బురద తొలగిస్తున్నారు. బురదలో చిక్కుకున్న వారిని గుర్తించేందుకు ఇస్రో ఇస్తున్న శాటిలైట్ చిత్రాలు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని అధికారులు చెబుతున్నారు.రెస్క్యూ ఆపరేషన్‌కు అవసరమైన అత్యాధునిక పరికరాలను యుద్ధ ప్రాతిపదికన విమానాల్లో ధరాలీ గ్రామానికి తరలిస్తున్నట్టు అధికారులు వివరించారు. కాగా గంగోత్రికి వెళ్లే యాత్రికులు మార్గమధ్యలో ధరాలీ గ్రామంలో ఆగుతుంటారు. ఈ క్రమంలో ధరాలీపై కొండచరియలు విరిగిపడ్డాయి. గ్రామాన్ని వరద ముంచెత్తింది. దాంతో పలు రోడ్లు మూతపడి యాత్రికులు ఎక్కడికక్కడ చిక్కుకుపోయారు. వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించడానికి ప్రాధాన్యం ఇస్తున్నట్లు అధికారులు తెలిపారు.

# జ్యువెలరీ షాపు సిబ్బందిపై యాసిడ్ చల్లి నగలు చోరీకి దొంగలు యత్నం



**చెన్నై:** ఇద్దరు దొంగలు జ్యువెలరీ షాపులో చోరీకి ప్రయత్నించారు. ఒక వ్యక్తి షాపు సిబ్బందిపై యాసిడ్ చల్లాడు. నగలు లాక్కొని పారిపోయేందుకు ప్రయత్నించాడు. అయితే యజమాని, మహిళా సిబ్బంది చాకచక్యంగా ఆ వ్యక్తిని పట్టుకున్నారు. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. తమిళనాడులోని సేలం జిల్లాలో ఈ సంఘటన జరిగింది. అతూర్‌లోని కడయిాథి ప్రాంతంలో ఏవీఎస్ జ్యువెలర్స్ షాపును వైతీశ్వరన్ నిర్వహిస్తున్నాడు. గురువారం రాత్రి 8.45 గంటల సమయంలో ఇద్దరు వ్యక్తులు కస్టమర్లుగా నటిస్తూ ఆ షాపులోకి ప్రవేశించారు.కాగా, వైతీశ్వరన్, ఆయన భార్య సెల్వ లక్ష్మి, మహిళా ఉద్యోగి వసంతి వారికి నగలు చూపించారు. ఇంతలో ఒక వ్యక్తి అకస్మాత్తుగా వారిపై యాసిడ్ పోశాడు. బంగారు ఆభరణాలను ఎత్తుకెళ్లేందుకు ప్రయత్నించాడు. దీంతో వైతీశ్వరన్, ఆయన భార్య, మహిళా ఉద్యోగి ప్రతిఘటించారు. ఒక వ్యక్తిని పట్టుకున్నారు.మరోవైపు మరో వ్యక్తి గన్ ఎక్కుపెట్టి బెదిరిస్తూ ఆ షాపు నుంచి బయటకు పారిపోయాడు. అయితే స్థానికులు అతడ్ని వెంబడించారు. సుమారు కిలోమీటరు దూరం వరకు అతడి వెనుక పరుగెత్తారు. చివరకు ఆ వ్యక్తిని పట్టుకున్నారు. అతడి చేతిలో ఉన్న రివాల్వర్‌ను లాక్కున్నారు. కాగా, ఈ సమాచారం తెలిసిన పోలీసులు వెంటనే అక్కడకు చేరుకున్నారు. ఆ ఇద్దరు దొంగలను అరెస్ట్ చేశారు. ఈ నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మరోవైపు ఆ షాపులోని సీసీటీవీలో రికార్డైన ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.

# సరిగాలేని రహదారులపై టోల్ వసూల్ చేయరాదు




**తిరువనంతపురం:** సరైన నిర్వహణ లేని రహదారులపై టోల్ వసూలు చేయరాదంటూ కేరళ హైకోర్టు కీలక తీర్పు వెలువరించింది. ప్రయాణికుల భద్రత, సజావుగా ప్రయాణం సాగించడానికి వీలు లేని రహదారులపై టోల్ వసూలు చేయడాన్ని అన్యాయమైనదిగా హైకోర్టు పేర్కొన్నది. తీవ్రమైన ట్రాఫిక్ రద్దీ, అత్యంత అధ్వానమైన రోడ్డు పరిస్థితులను కారణంగా చూపుతూ జాతీయ రహదారి–544పై ఎడప్పల్లి–మన్నుత్తీ మార్గంలో టోల్ వసూలును నాలుగు వారాలపాటు హైకోర్టు రద్దు చేసింది.జాతీయ రహదారులపై ప్రయాణాలు సజావుగా, భద్రతతో ఉండేట్టు చూడాల్సిన బాధ్యత జాతీయ రహదారుల ప్రాధికారిక సంస్థ(ఎన్‌హెచ్ఏఐ)దేనని హైకోర్టు ధర్మాసనం తేల్చిచెప్పింది. టోల్ వసూలు అనేది కాంట్రాక్ట్ హక్కుగా పేర్కొన్న 'ఎన్‌హెచ్ఏఐ' వాదనను ధర్మాసనం తోసిపుచ్చింది. ప్రైవేట్ ఒప్పందం కన్నా ప్రజా ప్రయోజనమే ముఖ్యమైందని తెలిపింది.

# మతం దాచి పెళ్లి చేసుకుంటే ఇకపై చెల్లదు- 10ఏళ్ల జైలు శిక్ష- ప్రభుత్వం కీలక నిర్ణయం



**న్యూ ఢిల్లీ :** మత మార్పిడిలపై హరియాణా ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. మతాన్ని దాచిపెట్టి పెళ్లి చేసుకునే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. ఈ మేరకు హరియాణా చట్టవ్యతిరేక మతమార్పిళ్ల నిరోధక చట్టం 2022ను పాటించాలని జిల్లా కలెక్టర్లకు, పోలీసులకు ఆదేశాలు జారీ చేసింది. ఈ చట్టం ప్రకారం మతాన్ని దాచి చేసుకున్న పెళ్లి చెల్లదు. ఇంకా చట్టరీత్యా విచారణను ఎదుర్కోవాల్సి ఉంటుంది. దీంతో పాటు వివాహం కోసం జరిగే మతమార్పిడిని ఈ చట్టం నిరోధిస్తుంది. ఈ చట్టాన్ని అతిక్రమిస్తే జరిమానాతో పాటు శిక్షలు విధిస్తారు. అవేంటంటేచట్ట వ్యతిరేక మత మార్పిడి 1-5 ఏళ్ల జైలు శిక్ష, సుమారు రూ. లక్ష జరిమానామతాన్ని దాచిపెట్టి వివాహం 3-10 ఏళ్ల జైలు శిక్ష, రూ. 3 లక్షల జరిమానా, వివాహం చట్టరీత్యా చెల్లదు.ఎస్?సీ, ఎస్టీకి చెందిన మైనర్? లేదా ఇతర వ్యక్తులను మతం మారిస్తే 4-10 ఏళ్ల జైలు శిక్ష, సుమారు రూ.3 లక్షల జరిమానాసామూహిక మత మార్పిడి (ఇద్దరికి మించితే) 5-10ఏళ్ల జైలుశిక్ష, సుమారు రూ.4 లక్షల జరిమానాచట్ట వ్యతిరేక మత మార్పిడి ద్వారా జన్మించే శిశువును చట్టబద్ధంగానే పరిగణిస్తారు. అయితే, పిల్లల వారసత్వ హక్కులు మాత్రం మతం ఆధారంగా కాకుండా సాధారణ వారసత్వ హక్కులు వర్తిస్తాయి.చట్టం ప్రకారం మత మార్పిడి ఎలామతం మారాలని భావిస్తున్న వ్యక్తి మొదటగా డిప్యూటీ కమిషనర్? ఎదుట సంబంధిత డిక్లరేషన్? ఫారమ్?ను నింపాలి. ఒకవేళ మతం మారే వ్యక్తి మైనర్? అయితే, వారి తల్లిదండ్రులు తప్పనిసరిగా ఫారమ్? బీ నింపాలి. మత పెద్దలు, నిర్వాహకుల సమక్షంలో మార్పిడి జరుగుతుంటే అందుకు సంబంధించిన వివరాలను ముందుగానే ఫారమ్? సీ ద్వారా అందించాలి. ఆ తర్వాత వీటిని పరిశీలించి డిప్యూటీ కమిషనర్? నోటీసులు జారీ చేస్తారుమత మార్పిడిని ఎలా ఆపాలినోటీసులు జారీ చేసిన తర్వాత ఎవరైనా 30 రోజుల లోపు డిప్యూటీ కమిషనర్?కు అభ్యంతరాలు తెలపాలి. గడువు ముగిసిన తర్వాత అభ్యంతరాలను పరిశీలించి దర్యాప్తు చేస్తారు. మత మార్పిడి బలవంతంగా, మోసపూరితంగా జరిగినట్లు తేలితే దీనిని రద్దు చేస్తారు. అయితే, ఎవరి మత స్వేచ్ఛను అడ్డుకోమని ప్రభుత్వ ఉద్దేశం పేరిట వ్యతిరేక కార్యకలాపాలను నిరోధించడమేనని తెలిపింది.

# ముసాయిదాపై ఏ రాజకీయ పార్టీ కూడా అభ్యంతరాలు చెప్పలేదు: ఈసీ

**బిహార్ :** బిహార్‌లో చేపట్టిన ప్రత్యేక సమగ్ర సవరణపై భారత ఎన్నికల సంఘం కీలక ప్రకటన చేసింది. ఆగస్టు 1వ తేదీన విడుదల చేసిన ఓటర్ల జాబితా ముసాయిదాకు ఏ రాజకీయ పార్టీ కూడా అభ్యంతరాలు తెలపలేదని గురువారం పేర్కొంది. ఓటుకు అర్హత ఉన్నవారిని వదలిపెట్టబోమని, అనర్హులను ఓటరు లిస్టులో చేర్చబోమని స్పష్టం చేసింది. ఈ మేరకు పై రోజువారీ బులెటిన్‌లో ఈసీ తెలిపింది.ఇప్పటివరకు ఓటరు ముసాయిదా జాబితాకు సంబంధించి 5,015 అభ్యంతరాలను స్వీకరించామని ఎన్నికల సంఘం చెప్పింది. కొత్త ఓటర్ల నుంచి 27,517 పైగా దరఖాస్తులను స్వీకరించామని ఈసీ తెలిపింది. ముసాయిదా జాబితాలో ఏమైనా అభ్యంతరాలు ఉంటే తమకు చెప్పాలని కోరింది. నిబంధనల ప్రకారం, ఏమైనా అభ్యంతరాలు ఉంటే ఏడు రోజుల గడువు ముగిసిన తర్వాత సంబంధిత ఎలక్ట్రోలర్, అసిస్టెంట్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్లు వాటిని పరిష్కరించాలి.అదే సమయంలో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ బిహార్ రాజకీయాల్లో? తీవ్ర వివాదానికి దారితీసింది. ఎన్నికల సవరణలో పెద్ద సంఖ్యలో ఓటర్ల తొలగింపు ఓటరు జాబితాలో 65 లక్షల ఓటర్ల పేర్లు చేర్చలేదని తేలింది. దీంతో వారి వివరాలను బహిర్గతం చేయాలని ఎన్?జీవో సుప్రీంకోర్టులో పిటిషన్? దాఖలు చేసింది. దీనిపై ఆగస్టు 9లోగా వివరణ ఇవ్వాలని సుప్రీంకోర్టు ఎన్నికల సంఘాన్ని కోరింది. ఎన్?జీవో తరఫున కోర్టులో హాజరైన న్యాయవాది ప్రశాంత్? భూషణ్? తన వాదనలు వినిపించారు. ఎవరు చనిపోయారు, ఎవరు వలసవెళ్లారనే దానిపై స్పష్టత ఇవ్వలేదని తెలిపారు. తొలగించిన ఓటర్ల వివరాలను, ఎన్?జీవో కాపీని ఇవ్వాలని ఎన్నికల తరఫున న్యాయవాదిని ధర్మాసనం పేర్కొంది. కొన్ని రాజకీయ పార్టీలకు తొలగించిన ఓటర్ల జాబితాను ఇచ్చామని, అయితే ఆ ఓటరు చనిపోయాడా లేదా వలస వెళ్లాడా అనే దానిపై ఇంకా స్పష్టత ఇవ్వలేదని ప్రశాంత్ భూషణ్ తెలిపారు.

# భారత్-అమెరికా వాణిజ్య సంబంధాల్లో మరో ట్విస్ట్ డొనాల్డ్ ట్రంప్ సంచలన వ్యాఖ్యలు



**అమెరికా:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారతదేశంతో వాణిజ్య చర్చలు జరపడానికి స్పష్టంగా నిరాకరించారు. సుంకాల వివాదం ఉన్నంత వరకు, ఈ విషయం ఖరారు అయ్యే వరకు భారతదేశంతో ఎలాంటి వాణిజ్య ఒప్పందం ఉండదని ట్రంప్ స్పష్టం చేశారు. సుంకాల సమస్యను పరిష్కరించే వరకు, వాణిజ్య ఒప్పందంపై చర్చలు ఉండవని ఆయన గురువారం ఓవల్ కార్యాలయంలో మీడియా సమావేశంలో వెల్లడించారు.భారత్‌పై సుంకాల బాంబులు ప్రయోగిస్తున్న అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌కు గట్టి గుణపాఠం చెప్పేందుకు భారత్ సిద్దమవుతోంది. ఎలాంటి పరిస్థితులనైనా ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉన్నామని ప్రకటించారు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ. భారత వ్యవసాయ ఉత్పత్తులను కాపాడడానికి అన్ని ప్రయత్నాలు చేస్తామని స్పష్టం చేశారు. ఇదే సమయంలో భారత్‌కు రష్యాతో పాటు చైనా అండగా నిలిచాయి. ట్రంప్ తీరును అటు పుతిన్ ఇటు జిన్‌పింగ్ తీవ్రంగా తప్పుపట్టారు. ట్రంప్ సుంకాలను దుర్వినియోగం చేస్తున్నారని చైనా విదేశాంగశాఖ ఆగ్రహం వ్యక్తం చేసింది.ఈనెలాఖరులో రష్యా అధ్యక్షుడు పుతిన్ భారత్‌లో పర్యటించబోతున్నారు. మాస్కోలో పర్యటిస్తున్న జాతీయ భద్రతాసలహాదారు అజిత్ దోవల్ స్వయంగా ఈవిషయాన్ని ప్రకటించారు. భారత్‌పై ట్రంప్ సుంకాల వేళ పుతిన్ భారత పర్యటన ప్రాధాన్యతను సంతరించుకుంది. రష్యా నుంచి చవగ్గా భారత్ ముడిచమురును దిగుమతి చేసుకుంటుందన్న నెపంతో ట్రంప్ భారత్‌పై అదనపు సుంకాలను విధించారు.మరోవైపు ఆగస్టు 31న చైనాలో జరిగే %బాజూ% సమ్మిట్‌కు ప్రధాని మోదీ హాజరవుతున్నారు. అమెరికా టారిఫ్‌లను ఉమ్మడిగా ఎదుర్కోవాలని భారత్ , రష్యా , చైనా నిర్ణయించాయి. భారత్‌పై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ విధించిన 50 శాతం సుంకాలపై రగడ కొనసాగుతోంది. ప్రధాని మోదీతోపాటు అన్ని పార్టీలు ట్రంప్ తీరును తప్పుపడుతున్నాయి. ట్రంప్ బెదిరింపులకు లొంగరాదని కేంద్రానికి సూచిస్తున్నాయి.ట్రంప్ విధించిన సుంకాలతో భారతీయ వస్తువుల ధరలు 50 శాతం పెరుగుతాయని, అప్పుడు భారతీయ వస్తువులను కొనడానికి ఎవరు ఇష్టపడరని అన్నారు థరూర్. అమెరికాపై భారత్ 17 శాతం సుంకాలను మాత్రమే విధిస్తోందని అన్నారు. ట్రంప్‌కి కౌంటర్‌గా అమెరికాపై భారత్ 50 శాతం సుంకాలు విధించాలని కోరారు. సుంకాల విషయంలో ట్రంప్ ద్వంద్వ వైఖరి అనుసరిస్తోందన్న అభిప్రాయంతో భారత్ ఉంది.

# ట్రంపరితనంను ఎదురించాల్సిందే !



అమెరికా అధ్యక్షుడు ట్రంప్ హద్దుమీరి ప్రవర్తిస్తున్న తీరు మరోమారు ప్రపంచ వ్యాప్తంగా నిరసనలు వ్యక్తం అవుతున్నాయి. ఏ దేశం ఎవరితో దోస్తానా చేయాలో..ఎవరితో వాణిజ్యం చేయాలో అన్న ఆంక్షలు విధించే హక్కు ట్రంప్‌కు ఎక్కడిదని ప్రశ్నించాలి. ఈ విషయంలో మోడీ దేశ సార్వభౌమాధికారాన్ని నిలబెట్టాలి. ట్రంప్ ఆంక్షలను అంగీకరించేది లేదని గట్టిగానే చెప్పాలి. చర్చలు జరిపేది లేదంటున్న ట్రంప్‌తో మనం కూడా అంతే మొండి వైఖరితో ఉండాలి. 140 కోట్ల జనాభా ఉన్న భారత్‌తో పెట్టుకుంటే ఏమవుతుందో చెప్పగలగాలి. ఒకవైపు మనపై వాణిజ్య ఆంక్షలు విధిస్తూ..మరోవైపు పాక్‌ను దువ్వుతున్న తీరు అమెరికా ద్వంద్వ నీతిని తెలియ చేస్తోంది. రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తున్న భారత్‌పై అమెరికా విధించిన అదనపు సుంకాలు తీవ్ర దుమారం రేపుతున్న వేళ ట్రంప్ ఏ మాత్రం తగ్గేది లేదన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. ఈ విషయంలో రెండు దేశాల మధ్య ఓ రకంగా విభేదాలు పొడసూపి నట్లుగానే భావించాలి. ట్రంప్ ఏకపక్ష నిర్ణయాలు భారత్‌కు పరీక్షగా మారాయి. ఈక్రమంలో మోడీ కూడా మనదేశ సార్వభౌమాధికారాన్ని కాపాడుకుంటూనే ముందుకు సాగాలి. ప్రపంచంలోనే అత్యధిక సుంకాలను తమపై విధించడంతో భారత్ దీటుగా స్పందించింది. తమ దేశంలోని రైతులు, మత్స్యకారులు, పాల ఉత్పత్తుల రంగంలోని వారి ప్రయోజనాలే ముఖ్యమని స్పష్టం చేసింది. అవసరమైతే ఆ భారాన్ని తామే భరిస్తామని వెల్లడించింది. మరోవైపు భారత్‌పై మరిన్ని ఆంక్షలను విధిస్తామని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించారు. ఇక ఆయన విధించిన సుంకాలు గురువారం నుంచి అమల్లోకి వచ్చాయి. దీనివల్ల అమెరికాలో కొన్నింటి ధరలు పెరగనున్నాయి. అయితే, అమెరికా అదనపు సుంకాల వల్ల రెండు దేశాల మధ్య తలెత్తిన వివాదం తాత్కాలికమేనని, త్వరలోనే సమసిపోతుందని ప్రవాస భారతీయ సంఘాలు అభిప్రాయపడుతున్నాయి. చర్చలు ఫలించి త్వరలో ఒప్పందం కుదరనుందనే ఆశాభావం వ్యక్తం చేశాయి. 50 లక్షల మంది ప్రవాస భారతీయులు అమెరికా అభివృద్ధిలో భాగస్వాములుగా ఉన్నారని పేర్కొన్నారు. భారతీయ ఉత్పత్తులపై 50శాతం సుంకాలను వేయడాన్ని ఇండియన్-అమెరికన్ల నేత, బైడెన్ మాజీ సలహాదారు అజయ్ భుటోరియా ఖండించారు. 'అమెరికాలో తక్కువ ధరలకు లభించే 50శాతం జనరిక్ మందులను భారత్ సరఫరా చేస్తోంది. ఈ సుంకాలు వాటి ధరలను పెంచుతాయి. దీనివల్ల అమెరికాలోని కుటుంబాలు, సీనియర్ సిటిజన్లు, చిన్న వ్యాపారులు ఇబ్బందులు పడతారు. మసాలా దినుసులు, పప్పులు, దీపావళి దుస్తుల ధరలు పెరుగుతాయని పేర్కొన్నారు. దుస్తులు, పాదరక్షల ధరలు 37శాతం దాకా పెరగవచ్చని అభిప్రాయపడ్డారు. ఇది ఎలా ఉన్నా మనం కూడా తగ్గేదేలా లేదన్నట్లుగా వ్యవహ రించాలి. కాంగ్రెస్ ఎంపి శశిథరూర్ ఇదే విషయాన్ని గుర్తుచేశారు.. ట్రంప్ విధించిన అదనపు సుంకాలపై ప్రధాని మోదీ గట్టిగా సమాధానమిచ్చారు. తమ రైతుల ప్రయోజనాల విషయంలో ఎప్పటికీ రాజీ పడబోమని, దానికి ఎంత మూల్యమైనా చెల్లించడానికి సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. రైతుల ప్రయోజనాలే మాకు అత్యంత ముఖ్యం. రైతులు, మత్స్యకారులు, డెయిరీ ఉత్పత్తిదారుల ప్రయోజనాల విషయంలో భారత్ ఎప్పటికీ రాజీ పడబోదు. వారిని కాపాడటం కోసం సుంకాల భారాన్ని సొంతగా భరించడానికీ సిద్ధం అని ప్రధాని స్పష్టం చేశారు. రష్యా నుంచి చమురు కొంటుందన్న కారణంతో భారత్‌పై 50శాతం సుంకాలను విధించిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.. మరో బాంబు పేల్చారు. తదుపరి మరిన్ని ఆంక్షలను చూస్తారంటూ హెచ్చరించారు. శ్వేతసౌధంలోని ఓవల్ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. 'భారత్‌పై మేం 50శాతం సుంకాలను విధించిన విషయం మీకు తెలుసు. ఆ దేశం రష్యా నుంచి చమురు దిగుమతి చేసుకునే దేశాల్లో రెండో స్థానంలో ఉంది. తొలిస్థానంలో ఉన్న చైనాకు అతి దగ్గరగా ఉంది. అందుకే భవిష్యత్తులో మరిన్ని ఆంక్షలను చూడబోతున్నారని పేర్కొన్నారు. ట్రంప్ తీరు చూస్తుంటే పిచ్చోడి చేతిలో రాయిలా ఉంది. తన వైఖరిని నెగ్గించుకోవడమే ఆయనకు ముఖ్యంగా ఉంది. ఎలన్ మస్క్ లాంటి వారినే దూరం పెట్టిన ట్రంప్‌కు భారత్ ప్రయోజనాలు ముఖ్యం కాదు. ఇకపోతే ఆపరేషన్ సింధూర్ తరవాత భారత్ సైనికంగా బలపడడంతో కూడా ట్రంప్ తట్టుకోవడం లేదని తెలుస్తోంది. ఇది కూడా ట్రంప్ వైఖరికి కారణం కావచ్చని వశ్లేషిస్తున్నారు. భారత్‌పై గతంలో విధించిన 25శాతం సుంకాలు గురువారం నుంచి అమల్లోకి వచ్చాయి. అదనంగా విధించిన మరో 25శాతం ఈ నెల 27వ తేదీ నుంచి అమల్లోకి వస్తాయి. మన దేశంతోపాటు అనేక దేశాలపై సుంకాలు గురువారం నుంచే అమల్లోకి వచ్చాయి. దీనివల్ల బిలియన్ల కొద్దీ డాలర్లు అమెరికాకు వస్తాయని ట్రంప్ ప్రకటించారు. ఈ సుంకాలు 10శాతం నుంచి 50శాతం దాకా ఉన్నాయి. మోడీ అధికారంలోకి వచ్చిన తరవాత గత పదకొండేళ్లుగా ఇలా ఎప్పుడూ జరగలేదు. అవినీతిరహితంగా పాలన సాగుతుందన్న పేరు వచ్చింది. అలాగే సాహసోపేత నిర్ణయాలు కూడా తీసుకుని సత్తా చాటింది. అయోధ్య, కాశ్మీర్, ట్రిపుల్ తలాక్ విషాయల్లో సాహసోపేత నిర్ణయాలు తీసుకున్నారు. ఇటీవల ఆపరేషన్ సిందూర్ ద్వారా మన సైనిక సత్తా చాటాం. పాక్‌కు గట్టిగా బుద్ది చెప్పాం. ప్రపంచవ్యాప్తంగా భారత్త్వర్యలకు గట్టి మద్దతు లభించింది. మోడీ సర్కార్ సాహస నిర్ణయాలకు వెనకాడదని రుజువు చేసుకుంది. సర్జికల్ స్ట్రయిక్స్ తరవాత, ఆపరేషన్ సిందూర్తరవాత కూడా పాక్ వైఖరిలో మార్పు రాలేదు. దాయాది దేశాన్ని ప్రపంచంలో దోషిగా నిలబెట్టిన ఘనత మోడీదే అని చెప్పక తప్పదు. ట్రంప్ విషయంలో ఏ నిర్ణయం తీసుకుంటారో అని దేశం ఆసక్తిగా ఎదురు చూస్తోంది.

## అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తికి ఊరట

**• నిషేధిత ఉత్తర్వులను వెనక్కి తీసుకున్న సుప్రీం**



**న్యూఢిల్లీ,ఆగస్ట్8:** అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తికిఊరట దక్కింది. గంతలో విధించిన నిషేధ ఉత్తర్వులను సుప్రీం వెనక్కు తీసుకుంది. హైకోర్టు జడ్జిపై ఆంక్షల విషయంలో గతంలో వెలువరించిన ఉత్తర్వులను సుప్రీంకోర్టు ఉపసంహరించుకుంది. అలహాబాద్ హైకోర్టుకు చెందిన ఓ న్యాయమూర్తి రిటైరయ్యేంతవరకూ ఆయనకు క్రిమినల్ కేసులు అప్పగించకూడదని ఆంక్షలు విధిస్తూ ఈనెల 4న వెలువరించిన ఉత్తర్వులను ఉప సంహరించుకుంటున్నట్లు పేర్కొంది. సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ అభ్యర్థన మేరకు న్యాయమూర్తులు జస్టిస్ జేబీ పార్దీవాలా, జస్టిస్ ఆర్.మహదేవన్‌లతో కూడిన ధర్మాసనం దీనిని వెనక్కి తీసుకున్నట్లు తెలుస్తోంది. ఈ కేసు విషయంలో తీర్పును పునఃపరిశీలించాలని కోరుతూ భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయ్ నుంచి తమకు లేఖ అందిందని ధర్మాసనం పేర్కొంది. సంబంధిత న్యాయమూర్తికి ఇబ్బందులు కలిగించడం తమ ఉద్దేశం కాదని.. అయితే కొన్ని విషయాల్లో పరిమితులు దాటినప్పుడు న్యాయవ్యవస్థ గౌరవాన్ని కాపాడటమే కోర్టు పనిచేస్తుందని జస్టిస్ పార్దీవాలా పేర్కొన్నారు. అంతకు ముందు ఇచ్చిన ఉత్తర్వులను వెనక్కి తీసుకున్నప్పటికీ అలహాబాద్ హైకోర్టు తీర్పు చట్టవిరుద్ధమని ఆందోళన వ్యక్తంచేశారు. న్యాయవ్యవస్థపై ప్రజల విశ్వాసాన్ని దెబ్బతీసే ఇటువంటి ఆదేశాలను విస్మరించలేమని స్పష్టం చేశారు. ఒక సివిల్ వివాదంలో క్రిమినల్ చర్యలకు అనుమతినిస్తూ అలహాబాద్ హైకోర్టుకు చెందిన ఓ న్యాయమూర్తి ఇటీవల జారీచేసిన ఆదేశాలకు సంబంధించిన కేసులో రి-టైరయ్యేంత వరకూ ఆయనకు ఎలాంటి క్రిమినల్ కేసులు అప్పగించవద్దని ఈనెల 4న సుప్రీం ధర్మాసనం ఆదేశించింది. ఈ వ్యవహారంలో సుప్రీంకోర్టు ఆదేశంలోని కొన్ని అంశాలు అమలుకాకుండా నిరోధించేందుకు ఫుల్ కోర్టును సమావేశపరచాలని అలహాబాద్ హైకోర్టుకు చెందిన 13 మంది న్యాయమూర్తులు గురువారం అలహాబాద్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తికి ఒక లేఖ రాశారు. హైకోర్టులపై పాలనాపరమైన పర్యవేక్షణ అధికారం సుప్రీంకోర్టుకు లేదని, అందుకే ఆగస్టు 4నాటి సుప్రీం ఆదేశాల్లో 24వ, 26వ పేరాల్లోని నిర్దేశాలను అమలుచేయరాదని ఫుల్‌కోర్టు తీర్మానించాలని జడ్జీలు కోరారు. ఈ నేపథ్యంలో 'సుప్రీం' తన ఉత్తర్వులను వెనక్కి తీసుకుంది.

## భారత్ వ్యూహాత్మక అడుగులు

**• రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో అజిత్ ధోవల్ భేటీ**

**• తాజా పరిణామాలపై ఇరు నేతలుచర్చ**

**మాస్కో,ఆగస్ట్8:** గత కొన్ని రోజులుగా భారత్, రష్యా, అమెరికా మధ్య ఆసక్తికరమైన పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. రష్యాతో భారత్ తన స్నేహాన్ని మరింత బలోపేతం చేసుకుంటోంది. ఇదే సమయంలో అమెరికా నుంచి వస్తున్న ఒత్తిడిని కూడా ఎదుర్కొంటోంది. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్, మన జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్‌తో మాస్కోలో గురువారం సమావేశమయ్యారు. ఈ సమావేశంలో భారత్-రష్యా మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యం మరింత బలపడింది. ఒక రోజు ముందు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, భారత్ నుంచి వచ్చే ఉత్పత్తులపై 25 శాతం అదనపు సుంకం విధిస్తూ ఆదేశాలు జారీ చేసిన తర్వాత ఈ మీటింగ్ జరిగింది. దీంతో భారత్ ఉత్పత్తులపై మొత్తం సుంకం 50 శాతానికి చేరింది. ఎందుకంటే, రష్యా నుంచి భారత్ చమురు కొనుగోలు చేయడం. ఈ సుంకాల విషయంలో అమెరికా ఒక షరతు కూడా పెట్టింది. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం, ఇప్పుడు నాలుగో ఏడాదిలోకి అడుగుపెడుతోంది. ఈ యుద్ధాన్ని శుక్రవారం నాటికి రష్యా ఆపకపోతే రష్యా చమురు కొనే దేశాలపై ఆంక్షలు డబుల్ చేస్తామని అమెరికా హెచ్చరించింది. ఈ కొత్త సుంకాలు రెండు దశల్లో అమల్లోకి వస్తాయి. మొదటి 25 శాతం ఆగస్టు 7 నుంచి, మరో 25 శాతం 21 రోజుల తర్వాత. అయితే, చర్చల ద్వారా ఏదైనా మార్పు వస్తే మాత్రం ఈ పరిస్థితి మారే అవకాశం ఉంది. అమెరికా ఈ నిర్ణయంతో భారత్-అమెరికా మధ్య ఉద్రిక్తత మరింత పెరిగింది. భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్, ఈ సుంకాలను అన్యాయం, ఆమోదయోగ్యం కాదని విమర్శించారు. ఇదిలా ఉంటే, అమెరికా కూడా రష్యా నుంచి యురేనియం, పల్లాడియం, ఎరువులు దిగుమతి చేసుకుంటు-ందని, దీన్ని డబుల్ స్టాండర్డ్స్ అనకూడదా? అని విమర్శించారు.

## శ్రావణ పౌర్ణమియే రాఖీ పండగ



### ఇదేరోజు యజ్ఞోపవీత ధారణ

**తిరుమల,ఆగస్ట్8:** శ్రావణమాసంలో అనేక పర్వదినాలు వస్తుంటాయి. విష్ణుమూర్తి జన్మనక్షత్రం శ్రవణం. ఈ నక్షత్రం చంద్రునితో కూడిన మాసం కావడంతో శ్రావణమాసం అంటారు. ఈ మాసంలో వర్షాలు ఎక్కువగా కురుస్తాయి. ఆకాశం మబ్బులతో వెండికొండలను తలపిస్తుంటుంది. పూర్వకాలం వేద అధ్యయనం శ్రావణమాసంలోనే ప్రారంభమయ్యేది. విష్యత్‌పురాణంలో రక్షాబంధన్ గురించి వివరించారు. బలి చక్రవర్తిని విష్ణుమూర్తి దేవతల కోరిక మేరకు బంధిస్తాడు. అయితే ఈ బంధం అతనికి రక్షణగా నిలుస్తుందని వరమిచ్చినట్టు తెలుస్తోంది. పాల్కురికి సోమనాధుడు ఈ పౌర్ణమిని నూలి పున్నమిగా అభివర్ణించాడు. కర్ణాటకలో నారికేళ పున్నమిగా పండగ నిర్వహిస్తారు. శ్రావణ పూర్ణిమను భారతదేశమంతా స్థానిక సంప్రదాయాల నేపథ్యంలో వేడుకగా నిర్వహిస్తుంటారు. నార్లీ పండగ, నూలి పున్నమి ఇలా రకరకాల పేర్లతో పిలుస్తుంటారు. భారతావనిలో శ్రావణ పౌర్ణమిని పర్వదినంగా పాటించడం వేదకాలం నుంచీ ఉంది. వేదాధ్యయనం చేసేవారు ఉపాకర్మ అనే పేరుతో శ్రావణ పౌర్ణమి రోజున విశేష కార్యాలను నిర్వర్తిస్తుం దేవారు. వారి నియమాలలో ఒకటైన యజ్ఞోపవీతధారణకు ఈ రోజున ప్రాధాన్యాన్ని ఇస్తుండేవారు. ఉపనయనం అనే విధి సంస్కారం దీనికి ఆధారంగా ఉండేది. యజ్ఞోపవీతాన్నే యజ్ఞ సూత్రం అని కూడా అంటారు. ఈ పౌర్ణమినాడు మహారాష్ట్ర, కర్ణాటక వంటి రాష్టాల్లో్ర సముద్రతీర వాసులు సముద్రం దగ్గరకు వెళ్లి సముద్రుడిని పూజిం చి కొబ్బరి కాయలను కొడతా రు. అందుకే దాన్ని నార్లీ పౌర్ణమి అనిపిలుస్తారు. వేదకా లం లో ఇది సాక్షాత్తు విష్ణుశక్తి స్వరూపంగా ఉన్నట్లు తెలుస్తోంది. రక్షా బంధాన్ని ఇప్పట్లోలా సోదరి, సోదరుడికి కట్టడమనేది తొలిరోజుల్లో ఉండేది కాదు. భర్త చేతికి భార్య కట్టేది. శత్రు జయాన్ని కలిగిస్తాయన్న నమ్మకంతో ఆవాలు, అక్షతలను వేసి పొట్లం కట్టేవారు. ఆవాలు, అక్షితలను రక్షాద్రవ్యం అనేవారు. ఈ రక్షాద్రవ్యాలున్న పొట్లాన్ని ఒక పరిశు భ్రమైన వస్త్రంలో ఉంచి మూటకట్టేవారు. దాన్ని పీఠంపై ఉంచి పూజించిన తర్వాత దాన్ని పురోహితుడితో చేతికి కట్టించుకునేవారు. పూజ చేసిన ఆ పొట్లం విష్ణుశక్తికి ప్రతిరూపమని నమ్మకం. ఆరోజుల్లో రాక్షసులకు, దేవతలకు చాలాకాలం యుద్ధం జరిగింది. రోజురోజుకూ దేవతల శక్తి సన్నగిల్లడం చూసిన ఇంద్రుని భార్య శచీదేవి శ్రావణ పౌర్ణమి నాడు విధివిధానంగా రక్షను రూపొందించి విష్ణుశక్తి స్వరూపమైన ఆ రక్ష మహిమను, శ్రావణ పౌర్ణమి విశేషాలను వివరించి దాన్ని ఇంద్రుడి చేతికి కట్టింది. ఆ తర్వాతే ఇంద్రుడు రాక్షసులను జయించగలిగాడు... ఇలా ఆనాడు ఒక భార్య భర్త చేతికి రక్షా బంధాన్ని కట్టిన సందర్భం ఉంది. కాలక్రమంలో ఆవాలు, అక్షతలు వేసి పూజించి కట్టిన పొట్లం నేడు రాఖీకి మధ్యలో పువ్వుగానో, కుచ్చుగానో మారిపోయి ఉండవచ్చని చెబుతారు. తర్వాత కాలంలో ఇది అన్నకు చెల్లెలు రాఖీగా కట్టే సంప్రదాయంగా మారిపోయి ఉండవచ్చు.







# అఖండ 2 డబ్బింగ్ పూర్తి ఓజీ అడ్డొచ్చిన తగ్గేదే లే



నందమూరి నటసింహం బాలకృష్ణ- మాస్ డైరెక్టర్ బోయపాటి శ్రీను కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న 'అఖండ 2' పై ప్రేక్షకుల్లో విపరీతమైన ఆసక్తి నెలకొంది. సింహ, లెజెండ్, అఖండ వంటి ఘన విజయాల తర్వాత ఈ జోడీ మరోసారి స్క్రీన్ మీద అదరగొట్టేందుకు సిద్ధమవుతోంది. అఖండ 2 చిత్రం 2021లో వచ్చిన బ్లాక్ బస్టర్ 'అఖండ' కు సీక్వెల్ కావడం విశేషం. ఆ చిత్రంలో బాలయ్య పోషించిన ఆఘోర పాత్ర, బోయపాటి మాస్ మేకింగ్, తమన్ బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ ప్రేక్షకులని ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఇప్పుడు ఆ ఫార్ములాను మరింత పవర్‌ఫుల్‌గా స్క్రీన్ మీదకి తీసుకురావాలని బోయపాటి తెగ కష్టపడుతున్నారు. ఈ భారీ పాన్ ఇండియా మూవీలో ప్రగ్యా జైశ్వాల్, సంజయ్ దత్, ఆది పినిశెట్టి, సంయుక్త మీనన్, జగపతిబాబు, హర్షాలీ మల్హోత్రా వంటి తారాగణం కనిపించనున్నారు. ఈ చిత్రాన్ని సెప్టెంబర్ 25, దసరా సందర్భంగా విడుదల చేయనున్నట్లు ప్రచారం జరిగింది. అయితే అదే సమయానికి పవన్ కళ్యాణ్ ఓజీ కూడా వస్తుండడంతో అఖండ 2 రిలీజ్ విషయంలో కాస్త సస్పెన్స్ నెలకొంది. ఇండస్ట్రీ టాక్ ప్రకారం సినిమాను డిసెంబర్‌లో లేదా సంక్రాంతికి వాయిదా వేసే అవకాశం ఉందని వార్తలు వస్తున్నా, మేకర్స్ మాత్రం ఇప్పటివరకు స్పందించలేదు. అయితే డబ్బింగ్ కూడా పూర్తి కావడంతో సెప్టెంబర్ 25 తేదీని ఫిక్స్ చేసినట్టు సమాచారం. పోటీలో వెనకడుగు వేయబోమని టీం ధీమాగా ఉంది.మరి రిలీజ్ డేట్‌పై అఫీషియల్ ప్రకటన ఎప్పుడు వస్తుందో చూడాలి. బాలకృష్ణకు ఇది రెండో సీక్వెల్ కాగా, బోయపాటి శ్రీనుకు ఇది ఫస్ట్ సీక్వెల్. ఇద్దరికీ ఇది మొదటి పాన్ ఇండియా సినిమా కావడం విశేషంహిందీ బెల్ట్‌లో 'అఖండ' డబ్బింగ్ సంచలనం రేపిన నేపథ్యంలో, 'అఖండ 2' కూడా భారీ వసూళ్లు రాబడుతుందని టీం భావిస్తోంది. తాజాగా బోయపాటి శ్రీను ఓ ప్రముఖ ఆలయాన్ని సందర్శించడమే కాక, సినిమాలో దేవాలయాల పవిత్రతను కాపాడే ఆఘోర పాత్రగా బాలయ్యను మరింత శక్తివంతంగా చూపించనున్నట్టు సమాచారం. ఈసారి యాక్షన్ సీన్లు, విజువల్ ఎఫెక్ట్స్, సనాతన ధర్మం అంశాలు .. ఇవన్నీ పాన్ ఇండియా స్థాయిలో నార్త్ ఆడియన్స్‌ను కూడా ఆకట్టుకునేలా ఉండనున్నాయి. 'అఖండ 2' పై అంచనాలు ఆకాశాన్ని తాకుతున్నాయి. సెప్టెంబర్ 25న విడుదలవుతుందా లేక వాయిదా పడుతుందా అన్నది అధికారికంగా క్లారిటీ రావాల్సి ఉంది.

# జడల్ ఆగయా 'ది ప్యారడైజ్' నుంచి నాని ఫస్ట్ లుక్ రిలీజ్




హిట్ 3తో సూపర్ హిట్ అందుకున్న నేచురల్ స్టార్ నాని కథానాయకుడిగా నటిస్తున్న తాజా చిత్రం ది ప్యారడైజ్. దసరా సినిమాతో బ్లాక్ బస్టర్ అందుకున్న శ్రీకాంత్ ఓదెల ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తుండగా.. రాక్ స్టార్ అనిరుధ్ రవిచందర్ ఈ సినిమాకు సంగీతం అందిస్తున్నాడు. ఇప్పటికే ఈ సినిమా నుంచి అనౌన్స్‌మెంట్ టీజర్‌ను విడుదల చేయగా.. మంచి స్పందన లభించింది. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ చిత్రం నుంచి మేకర్స్ నాని ఫస్ట్ లుక్‌తో పాటు సినిమాలో నాని పాత్రను రివీల్ చేశారు మేకర్స్. ఈ మూవీలో నాని జడల్‌అనే పాత్రలో కనిపించబోతున్నట్లు చిత్రబృందం రాసుకోచ్చింది.ఈ చిత్రం తెలుగుతో పాటు హిందీ, తమిళ, కన్నడ, మలయాళం, బెంగాలీ, ఇంగ్లీష్ మరియు స్పానిష్ భాషల్లో వచ్చే ఏడాది (2026) మార్చి 26న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఈ చిత్రం 1980ల కాలంలో హైదరాబాద్‌లో జరిగిన కొన్ని నిజమైన సంఘటనల ఆధారంగా తెరకెక్కుతున్నట్లు సమాచారం. ఇది ఒక యాక్షన్ థ్రిల్లర్ కథాంశంతో రూపొందుతోంది.

# కాంతార 2 నుంచి కనకవతి వచ్చేసింది

## మహారాణి లుక్‌లో వావ్ అనిపించిన స్టార్ హీరోయిన్




'కాంతార' సినిమాలో కన్నడ బ్యూటీ సప్తమి గౌడ హీరోయిన్ గా నటించింది. ఈ సినిమాతో పాన్ ఇండియా రేంజ్ లో గుర్తింపు తెచ్చుకుందీ అందాల తార. ఇప్పుడు తెలుగుతో పాటు పలు సినిమాల్లో నటిస్తూ బిజీగా ఉంటోంది సప్తమి గౌడ. ఇదిలా ఉంటే కాంతార సినిమాకు ప్రీక్వెల్ గా తెరకెక్కుతోన్న 'కాంతార: చాప్టర్ 1' లో హీరోయిన్ ఎవరో ఇప్పటివరకు వెల్లడించలేదు మేకర్స్. ఇప్పుడు ఈ విషయంపై చిత్ర బృందం నుంచి అధికారిక అప్‌డేట్ వచ్చింది. వరలక్ష్మి వ్రతాన్ని పురస్కరించుకుని కాంతార 2 నుంచి కనకవతి పాత్ర పోస్టర్ విడుదలైంది. ప్రస్తుతం వరుస సినిమాలతో బిజీగా ఉంటోన్న రుక్మిణి వసంత్ ఈ పాత్రను పోషిస్తోంది. 'కాంతార: చాప్టర్ 1: విడుదలకు కొన్ని నెలలే మిగిలి ఉంది. అందుకే, ఈ సినిమాను భారీ స్థాయిలో ప్రమోట్ చేయడానికి చిత్ర బృందం సిద్ధంగా ఉంది. ఇందులో భాగంగా, ఈ సినిమా హీరోయిన్‌ను పరిచయం చేశారు. సప్త సాగరాలు దాటి సినిమాతో ఆడియెన్స్ మనసులు దోచేసిన రుక్మిణీ వసంత్ ఈ సినిమాలో భాగం కావడంతో కాంతార 2పై అంచనాలు అమాంతం పెరిగాయి. ఈ సినిమాలో రుక్మిణి వసంత్ యువరాణిలా కనిపిస్తోంది. సినిమాలో ఆమె పాత్ర ఏంటన్నది సస్పెన్స్ గా ఉంది. కొత్తగా రిలీజైన పోస్టర్ వెనుక భాగాన్ని చూస్తే, అది రాజ సభలా కనిపిస్తుంది. అలాగే, ఇది కదంబ కాలం నాటి కథ కాబట్టి, రుక్మిణి రాణి పాత్ర పోషిస్తుందా లేదా యువరాణి పాత్ర పోషిస్తుందా అనేది తెలియాల్సి ఉంది.కాంతార: చాప్టర్ 1' సినిమాలో హీరోయిన్ ఎవరు అనే దానిపై చాలా చర్చలు జరిగాయి. ఎట్టకేలకు ఇప్పుడు ఈ ప్రశ్నకు సమాధానం దొరికింది. రుక్మిణి వసంత్ కు పాన్-ఇండియా స్థాయిలో డిమాండ్ ఉంది. ఆమె ఇప్పటికే చాలా సూపర్ హిట్ చిత్రాల్లో నటించింది. 'కాంతార: చాప్టర్ 1' చిత్రానికి అరవింద్ ఎస్. కశ్యప్ సినిమాటోగ్రఫీ అందించగా, బి. అజనీష్ లోక్‌నాథ్ సంగీతం అందించారు. హొంబాలే ఫిల్మ్స్ పతాకంపై విజయ్ కిరగందూర్ ఈ చిత్రాన్ని నిర్మించారు. ఈ చిత్రం అక్టోబర్ 2న కన్నడ, తెలుగు, హిందీ, తమిళం, మలయాళం, బెంగాలీ, ఇంగ్లీష్ భాషలలోప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది.

# ఇండస్ట్రీ హిట్ సినిమాతో ఎంట్రీ ఇవ్వలిసింది కానీ మిస్ అల్లు అర్జున్



ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ పుష్ప సినిమాతో పాన్ ఇండియా స్టార్ గా మారిపోయాడు. సుకుమార్ దర్శకత్వంలో వచ్చిన పుష్ప, పుష్ప 2 సినిమాలు రెండు భారీ హిట్ అయ్యాయి. దాంతో ఇప్పుడు అల్లు అర్జున్ వరుసగా పాన్ ఇండియా సినిమాలు చేస్తున్నాడు. ప్రస్తుతం స్టార్ డైరెక్టర్ అట్లీ దర్శకత్వంలో సినిమా చేస్తున్నాడు అల్లు అర్జున్. ఈ సినిమా హాలీవుడ్ రేంజ్ లో తెరకెక్కుతుంది. ఈ సినిమాలో దీపికా పదుకొనె హీరోయిన్ గా నటిస్తుంది. త్వరలోనే ఈ సినిమా షూటింగ్ ప్రారంభంకానుంది. అల్లు అర్జున్ కెరీర్ లో ఎన్నో సూపర్ హిట్స్ అందుకున్నాడు. సినిమా సినిమాకు వేరియేషన్ చూపిస్తూ ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నాడు. బన్నీకి కేవలం తెలుగు రాష్ట్రాల్లోనే కాదు. ఇండియా మొత్తం ఫ్యాన్స్ ఉన్నారు. ముఖ్యంగా కేరళలో అల్లు అర్జున్ కు విపరీతమైన ఫ్యాన్ బేస్ ఉంది. ఇదిలా ఉంటే అల్లు అర్జున్ ఓ బ్లాక్ బస్టర్ మూవీని మిస్ చేసుకున్న విషయం మీకు తెలుసా.?ఇది కూడా చదవండి :ఇదెక్కడి మేకోవర్ మావ..! అల్లుఅర్జున్ వరుడు హీరోయిన్ గుర్తుందా.? ఇప్పుడు సినిమాలు మానేసిఅల్లు అర్జున్ మిస్ చేసుకున్న సినిమాతో ఓ యంగ్ హీరో భారీ హిట్ అందుకున్నాడు. ఇంతకూ ఆ సినిమా ఎదో.. ఆ యంగ్ హీరో ఎవరో తెలుసా.? అవును ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ ఓ భారీ హిట్ సినిమాను మిస్ చేసుకున్నారు. ఆ సినిమా ఎదో కాదు తేజ దర్శకత్వంలో నితిన్ హీరోగా నటించిన జయం. అవును జయం సినిమాను ముందుగా అల్లు అర్జున్ చేయాల్సింది. కానీ ఆ సినిమా మిస్ అయ్యింది.నిజానికి జయం సినిమాతో అల్లు అర్జున్ ఇండస్ట్రీకి పరిచయం అవ్వాల్సి ఉండట.. కానీ అది జరగలేదు. ఆతర్వాత దర్శకేంద్రుడు రాఘవేంద్రరావు డైరెక్షన్ లో గంగోత్రి సినిమాతో హీరోగా పరిచయం అయ్యాడు అల్లు అర్జున్. గంగోత్రి సినిమా మంచి విజయాన్ని అందుకుంది. ఆతర్వాత వరుసగా సినిమాలు చేస్తూ దూసుకుపోతున్నాడు అల్లు అర్జున్. స్టైలిష్ స్టార్ గా.. ఆతర్వాత ఐకాన్ స్టార్ గా, ఇప్పుడు పాన్ ఇండియా స్టార్ గా ఎదిగాడు. ఇక అల్లు అర్జున్ మిస్ చేసుకున్న జయం సినిమా ఇండస్ట్రీ హిట్ గా నిలిచింది.

# సినిమా షూటింగ్‌లకు గమ్యస్థానంగా తెలంగాణ



సింగిల్ విండో వ్యవస్థలో అన్ని సినిమా షూటింగ్ అవసరాల కోసం "ఫిల్మ్ ఇన్ తెలంగాణ" పోర్టల్ అభివృద్ధిని "వన్ స్టాప్ షాప్"గా అభివృద్ధి చేయడంతో సహా ఒక కార్యాచరణ ప్రణాళికను రూపొందించనున్నట్లు జయేష్ రంజన్ తెలిపారు. ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, యువజనాభివృద్ధి, పర్యాటక, సంస్కృతిక శాఖ, ముఖ్యమంత్రి కార్యాలయంలోని పరిశ్రమలు, పెట్టుబడుల సెల్ సీఈవో జయేష్ రంజన్ ఆధ్వర్యంలో రాష్ట్రంలో ఎంఐసీఈ అండ్ ఫిల్మ్ పర్యాటక రంగాలను మరింత బలోపేతం చేయడంతో పాటు ప్రోత్సహించడానికి స్టేక్ హోల్డర్ల సమావేశం గురువారం తాజ్‌కృష్ణలో నిర్వహించారు. పలు రంగాలకు చెందిన 40 మంది కీలక స్టేక్ హోల్డర్లు, పరిశ్రమల ప్రతినిధులు సమావేశమై రాష్ట్ర ఎంఐసీఈ పర్యాటక ప్రొఫైల్ అభివృద్ధికి సమగ్ర రోడ్‌మ్యాప్‌పై చర్చించారు. ఈ సమావేశం అనంతరం ఫెడరేషన్ నాయకుడు అనిల్ వల్లభనేని మాట్లాడుతూ 'నిర్మాతల వైపు నుంచి అందిన నాలుగు ప్రతిపాదనలపైనే చర్చ జరిగింది. రెండింటిని అంగీకరించాము. మరో రెండు ప్రతిపాదనలపై యూనియన్‌లో చర్చ జరగాలి. ఈ సమస్యను ఫిల్మ్ ఛాంబర్, ంటాం. రెండ్రోజుల్లో ఛాంబర్ మీటింగ్ ఉండొచ్చు. చిరంజీవి, బాలకృష్ణ అందరికీ అన్నారు. నిర్మాత తమ్మారెడ్డి భరద్వాజ మాట్లాడుతూ 'సమస్య త్వరలోనే పరిష్కారమ వుతుంది. నిర్మాతల ప్రతిపాదనలపైనే ప్రధానంగా చర్చ జరిగింది. దినసరి వేతనం తీసుకునే వారు ఎన్ని రోజులు పనిచేస్తారనేది ముఖ్యం. సాఫ్ట్‌వేర్ వాళ్లతో సినీ కార్మికులకు పోలిక అనవసరం. నిర్మాతలు, కార్మికులు సామరస్యంగా సమస్యను అత్యంత్ష్నహపూర్వక, తక్కువ పెట్టుబడులతో అత్యంత లాభదాయకమైన గమ్యస్థానంగా మార్చే అవకాశాలపై ఇందులో చర్చించారు. దీనిపై సమగ్ర కార్యాచరణ ప్రణాళికను ఆగస్టు చివరి నాటికి లేదా ప్రపంచ పర్యాటక దినోత్సవం (సెప్టెంబర్ 27) నాటికి ప్రకటిస్తామని జయేష్ రంజన్ తెలిపారు. తెలంగాణ ఫిల్మ్ డెవల్‌పమెంట్ కార్పొరేషన్ చైర్మన్ దిల్ రాజుతో కలిసి ఫిల్మ్ టూరిజం, నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టూరిజం అండ్ హాస్పిటాలిటీ మేనేజ్‌వె ంంట్(నిథిమ్)కు సంబంధించి స్టేక్ హోల్డర్ల సమావేశాన్ని కూడా నిర్వహించారు. ఈ సమావేశంలో పలు ప్రభుత్వ విభాగాల నుండి దాదాపు ఇరవై మంది ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఆబాల గోపాలాన్ని అలరించే చిత్రం



బెల్లంకొండ సాయి శ్రీనివాస్, అనుపమా పరమేశ్వరన్ జంటగా నటిస్తున్న చిత్రం 'కిష్కిందపురి'. కౌశిక్ పెగల్లపాటి దర్శకత్వంలో సాహు గారపాటి నిర్మిస్తున్నారు. చిత్రబృందం మ్యూజిక్ ప్రమోషన్స్‌ను ప్రారంభించి ంది. గురువారం నిర్వహించిన కార్యక్రమంలో తొలి గీతాన్ని విడుదల చేసింది. ఈ రొమాంటిక్ డ్యూయెట్‌కు చైతన్ భరద్వాజ్ స్వరాలందించగా, పూర్ణాచారి సాహిత్యం అందించారు. జావేద్ అలీ ఆలపించారు. ఈ సంద ర్భంగా బెల్లంకొండ సాయి శ్రీనివాస్ మాట్లాడుతూ 'ఆబాల గోపాలాన్ని అలరించే చిత్రమిది. ఈ హారర్ మిస్టరీ ఆద్యంతం ప్రేక్షకులను ఉత్కంఠకు గురిచేస్తుంది' అన్నారు.చిత్రం 'కిష్కిందపురి'. కౌశిక్ పెగల్లపాటి మ్యూజికల్ లవ్‌స్టోరీగా ఈ చిత్రాన్ని తెరకెక్కించిత్రం 'కిష్కిందపురి'. కౌశిక్ పెగల్లపాటి చామని, కథానుగుణంగా మంచి పాటలు కుదిరాయని, అద్భుతమైన స్పందన వస్తు న్నదని, ఇప్పటికే కేవలం ఇన్‌స్టాలోనే 16 మిలియన్ల వ్యూస్ తెచ్చుకున్నదని, యూట్యూట్‌లో అయితే ఏకంగా 1.5 మిలియన్ల వ్యూస్ దాటిందని మేకర్స్ తెలిపారు.ఓ జంట అందమైన ప్రేమప్ర యాణానికి అద్దంపట్టే చిత్రమిదని దర్శకుడు తెలిపారు. 'ఇది నా కెరీర్‌లో ప్రత్యేక చిత్రం. కొన్ని ఘ ట్టాలు చాలాకాలం పాటు ప్రేక్షకులకు గుర్తుండిపోతాయి' అని అనుపమా తెలిపారు. త్వరలో విడుదల తేదీని ప్రకటిస్తామని కౌశిక్ చెప్పారు.

**Editor, printer, published Owned by CHINTHALA RAMAKRISHNA Gummadidala (M&V) SANGAREDDY DIST TELANGANA State 502313 ph 8499902850/RNI NO:TELTEL/2022/81794**